
Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
# తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 298 | హైదరాబాద్ | ఆదివారం | 14 -07 - 2024 | పేజీలు: 8 | రూ.3/-







**తెలంగాణ వీణ,కూకట్‌పల్లి,జూలై13:** శనివారం జేఎన్టీయూలో ఏర్పాటు చేసిన, క్వాలిటీ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ పై ఇంటరాక్షన్ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కార్యక్రమంలో బాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ,ప్రభుత్వ విధానాలను వివరించాలనే ఈ కార్యక్రమం చేపట్టామని.ప్రతీ.నిరుపేద బిడ్డ గొప్పగా చదవాలని ఆనాడు వైఎస్ఆర్ ఫీజు రీయింబర్స్ మెంట్ నిర్ణయం తీసుకున్నారనీ కానీ రకరకాల పరిస్థితులలో ప్రాధాన్యతలు మారి. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు మిగతా 2లో.

## విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి
# గుడ్ న్యూస్

● ఉద్యోగాలను సృష్టించేవి కాదు మేధావులను అందించే సంస్థలుగా ఇంజనీరింగ్ కాలేజీలు ఉండాలి ● ఈ విద్యాసంవత్సరంలో ఫీజు రీ ఇంబర్స్మెంట్ చెల్లిస్తాము ● కేవలం కంప్యూటర్ సైన్స్ కాదు మెకానికల్ , ఇంజినీరింగ్ కోర్స్ లను ప్రోత్సహించాలి ● యువత కోసం త్వరలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



## ఉప ఎన్నికల్లో 'ఇండియా' కూటమి జోరు..

**తెలంగాణ వీణ,హైదరాబాద్,జూలై 13:** సార్వత్రిక ఎన్నికల తర్వాత అధికార, విపక్షాలకు తొలి పరీక్షగా భావించిన అసెంబ్లీల ఉప ఎన్నికల్లో 'ఇండియా కూటమి' జయకేతనం ఎగురవేసింది.దేశవ్యాప్తంగా 7 రాష్ట్రాల్లోని 13 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల ఫలితాల్లో విపక్ష కూటమి 10 చోట్ల విజయం సాధించింది. బీజేపీ రెండు స్థానాలకు పరిమితమైంది. మరో చోట స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. పశ్చిమ బెంగాల్లోని 4, హిమాచల్ ప్రదేశ్లోని మూడు, ఉత్తరాఖండ్లోని రెండు, పంజాబ్, బిహార్, తమిళనాడు, మధ్యప్రదేశ్లోని ఒక్కో స్థానానికి జులై 10న ఉప ఎన్నిక పోలింగ్ జరిగింది.

## నిరుద్యోగులకు నిరాశే మిగిలింది: ఎంపి ఈటల రాజేందర్




**తెలంగాణ వీణ,హైదరాబాద్,జూలై 13:** ఉద్యోగాల భర్తీ జరుగుతుందని ఆశపడ్డ నిరుద్యోగులకు నిరాశే మిగిలిందని మల్కాజిగిరి ఎంపీ ఈటల విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తమ డిమాండ్లపై రౌండ్ టెంపుల్ సమావేశం సోమాజిగూడలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రెండు లక్షల ఉద్యోగాల భర్తీ దేవుడు ఎరుగు, ఇప్పుడు జరుగుతున్న ఉద్యోగాల పరీక్షకు గ్యాప్ ఇవ్వమని అడిగితే గొడ్లను కొట్టినట్టు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోచింగ్ సెంటర్లు డబ్బులు ఇస్తే నిరుద్యోగులు ఆందోళన చేస్తున్నారని సిఎం అభాండాలు వేస్తుంటే కంచె చేను మేసినట్టు ఉందని ఆరోపించారు. అహంకా రంతో వ్యవహరిస్తే కెసిఆర్‌కు ఏ గతి పట్టిందో మీకు కూడా అదే పడుతుంది హెచ్చరిస్తూ ఆ సోయితో పనిచేయాలని సూచించారు. బేషజాలకు పోకుండా వారు అడుగుతున్న డిమాండ్ల పట్ల మిగతా 2లో.

## కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలిక ఊడినట్టుంది..!



**తెలంగాణ వీణ,హైదరాబాద్,జూలై 13:** రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలిక ఊడినట్టుగా సీఎం రేవంత్ రెడ్డి వైఖరి ఉందన్నారు.కొత్తగా అనేక పథకాలు ఇస్తామని, ఉన్న సంక్షేమ పథకాలకు వచ్చే డబ్బును పెంచుతామని దొంగ హామీలు ఇచ్చి రేవంత్ సర్కార్ గద్దెనెక్కిందని విమర్శించారు. ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న లబ్ధిదారుల నుంచి సొమ్ముని వెనక్కు రాబట్టే వింత చేష్టలు మొదలుపెట్టిందని కేటీఆర్ అన్నారు. ఏవో సాంకేతిక కారణాలు చూపిస్తూ వేలాది మంది ఆసరా పెన్షన్ లబ్ధిదారుల నుంచి డబ్బును ప్రభుత్వానికి వెనక్కు పంపమని నోటీసులు ఇస్తోందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దాసరి మల్లమ్మ అనే 80 ఏళ్ల ముసలమ్మకు ఆసరా పెన్షన్ కింద వచ్చిన ఒక లక్షా 72 వేల రూపాయలు వెనక్కు కట్టాలని నోటీసు ఇచ్చారని కేటీఆర్ పేర్కొన్నారు. ఒంటరి మహిళగా పక్షవాతంతో బాధపడుతున్న దాసరి మల్లమ్మ వంటి వృద్ధుల నుంచి కేసీఆర్ సర్కారు ఇచ్చిన ఆసరా పెన్షన్ సొమ్మును తిరిగి లాక్కోవడానికి ప్రయత్నించడం రేవంత్ సర్కార్ అమానవీయ వైఖరికి నిదర్శనమన్నారు. వెంటనే పేదల మీద ఇటువంటి దుర్మార్గపు చర్యలు మానుకోవాలన్నారు. లేకుంటే ప్రజలే కాంగ్రెస్ మీద తిరగబడతారని కేటీఆర్ హెచ్చరించారు.



## ఇకపై నా కాళ్లకు దండం పెట్టొద్దు.. కేడర్‌కు చంద్రబాబు ఆదేశం

**తెలంగాణ వీణ,మంగళగిరి,జూలై 13:**ఇకపై తన కాళ్లకు దండం పెట్టొద్దని.. అలా చేస్తే తాను కూడా దండం పెడతానని సీఎం చంద్రబాబు అన్నారు. మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజా వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా చంద్రబాబును కలిసేందుకు వచ్చి కొందరు పార్టీ కేడర్ ఆయన కాళ్లకు దండం పెట్టారు. అయితే తన కాళ్లకు దండం పెట్టే సంస్కృతిని వీడాలని చంద్రబాబు సూచించారు. నాయకులకు పార్టీ శ్రేణులు, ప్రజలు దండం పెట్టొద్దన్నారు. తల్లిదండ్రులు, దేవుళ కాళ్లకు మాత్రమే దండం పెట్టాలని, నాయకులకు కాదని సీఎం చెప్పారు.

# ఇక అన్నీ సవాళ్లే !

● ఇప్పటికే అన్నదాతల నుంచి తీవ్ర వ్యతిరేకత సైనికుల నుంచి ప్రతిఘటన
● బలం పుంజుకుంటున్న ప్రతిపక్షం
● 'అగ్ని'పరీక్ష కాబోతున్న శాసనసభ ఎన్నికలు




**తెలంగాణ వీణ,న్యూఢిల్లీ,జూలై 13:** కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం కొలువుదీరింది. గత రెండు పదవీకాలాలతో పోలిస్తే ప్రస్తుత ఎన్‌డిఎ సంకీర్ణ పాలన సవాళ్లతో కూడుకున్నది. దిగువసభలో బిజెపి సభ్యుల బలం 240కి దిగజారడంతో గత రెండు దఫాలుగా సాగినట్లు ఇప్పుడు ఏకచ్ఛత్రాధిపత్యాన్ని చెలాయిస్తానంటే కుదరదు. రాహుల్ గాంధీ, ఇండియా వేదికలోని ఇతర భాగస్వాములు మోడీ దూకుడును నిలువరించేందుకు సిద్ధమవుతున్నారు.

### రాబోయేది ఎన్నికల సీజనే

సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్షాలు బలం పుంజుకున్నాయి. రెట్టించిన సమధికోత్సాహంతో ప్రత్యర్థిని కంగు తినిపించేందుకు సర్వ శక్తులను కేంద్రీకరిస్తున్నాయి. ఈ ఏడాది చివరలో మహారాష్ట్ర, హర్యానా, జార?ండ్ రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. మిగతా 2లో.

## ఆస్పత్రి నుంచి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ డిశ్చార్జ

**తెలంగాణ వీణ,నేషనల్ బ్యూరో,జూలై 13:** వెన్నునొప్పితో బాధపడుతూ గురువారం రోజు ఢిల్లీ ఎయిమ్స్ ఆస్పత్రిలో చేరిన రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శనివారం మధ్యాహ్నం డిశ్చార్జ్ అయ్యారు. రెండు రోజుల చికిత్స అనంతరం ఆయన కోలుకున్నారని ఎయిమ్స్ వైద్యులు తెలిపారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లోని లఖ్‌నవూ నుంచి లోక్‌సభకు పోటీచేసి రాజ్‌నాథ్ గెలిచారు. ఆయన 13 ఏళ్ల వయసులోనే ఆర్ఎస్ఎస్‌లో చేరి 1977లో ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్ నుంచి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. జయప్రకాష్ నారాయణ్ ఉద్యమంతో ఆయన బాగా కనెక్ట్ అయ్యారు. 1975లో ఎమర్జెన్సీ టైంలో రాజ్ నాథ్ సింగ్ జైలుకు కూడా వెళ్లారు. జైలు నుంచి విడుదలయ్యాక మళ్లీ అసెంబ్లీకి ఎన్నికయ్యారు.



## త్వరలో అన్ని జిల్లా కేంద్రాలకు ఏసీ బస్సులు..



2లో



## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ ఎంఎల్ఎ

# పెన్షన్ల రికవరీపై స్పందించిన మంత్రి సీతక్క



**తెలంగాణ వీణ, హైదరాబాద్, జూలై13:** దాసరి మల్లమ్మకు వృద్ధాప్య పెన్షన్ రికవరీ నోటీసుపై మంత్రి సీతక్క వివరణ ఇచ్చారు. ANMగా చేస్తూ కుమార్తె చనిపోవడంతో మల్లమ్మకు నెలకు రూ.24,073 కుటుంబ పెన్షన్ వస్తోంది. ఇదే సమయంలో ఆమె వృద్ధాప్య పెన్షన్ తీసుకుంటోంది. ఒకే వ్యక్తి రెండు పెన్షన్లు పొందడం రూల్స్కు విరుద్ధం. 1,826 మంది 2 పెన్షన్లు పొందుతున్నట్లు ట్రెజరీ గుర్తించి నోటీసులిచ్చింది' అని ఆమె వెల్లడించారు.

# కల్లు గీత కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్

**తెలంగాణ వీణ,హైదరాబాద్,జూలై13:** కల్లు గీత కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం భారీ గుడ్ న్యూస్ చెప్పింది. బీసీ కార్పొరేషన్ ద్వారా ఉచితంగా గీత కార్మికులకు రక్షణ కిట్లు పంపిణీ పంపిణీ చేయనున్నట్లు తెలిపింది.చెట్టు ఎక్కుతుండగా గౌడన్నలు ప్రమాదాల బారిన పడకుండా ఈ సేఫ్టీ కిట్లు ఉపయోగపడనున్నాయి. ఐఐటీ హైదరాబాద్తో కలిసి ఆధునిక టెక్నాలజీతో ఈ సేఫ్టీ కిట్లను తయారు చేశారు. కాగా, ఈ సేఫ్టీ కిట్ల డిస్ట్రిబ్యూషన్ను అబ్దుల్లాపూర్మెట్లో రేపు (ఆదివారం) ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

# సీఎం రేవంత్ నివాసానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే..!



**తెలంగాణ వీణ,హైదరాబాద్, జూలై13:** కాంగ్రెస్లో మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేరనున్నట్లు తెలుస్తోంది. పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హస్తం పార్టీలో చేరేందుకు సీఎం రేవంత్ నివాసానికి చేరుకున్నట్లు వార్తలొస్తున్నాయి. కాసేపట్లో ఆయన కాంగ్రెస్లో చేరుతారని జోరుగా ప్రచారం జరుగుతోంది. కాగా ఇవాళ ఉదయమే శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ హస్తం గూటికి చేరారు.

# సీఎం రేవంత్ వ్యాఖ్యలపై భగ్గుమన్న నిరుద్యోగ యువత..

**- అశోక్నగర్లో భారీ ధర్నా**



**తెలంగాణ వీణ,హైదరాబాద్,జూలై 13 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై నిరుద్యోగ యువత భగ్గుమన్నారు. నిరుద్యోగులను అవమానించేలా రేవంత్ మాట్లాడుతున్నారని నిరుద్యోగులు ధ్వజమెత్తారు. హైదరాబాద్ అశోక్నగర్లో భారీ ధర్నాకు దిగారు. రోడ్డును దిగ్బంధం చేశారు. ప్రభుత్వం దిగి వచ్చే వరకు తమ పోరాటం కొనసాగుతోందని నిరుద్యోగులు తేల్చిచెప్పారు.ఈ సందర్భంగా నిరుద్యోగులు మాట్లాడుతూ.. తమ వెనుకాల ఏ రాజకీయ పార్టీ లేదని స్పష్టం చేశారు. కావాలని కొందరు సీఎం రేవంత్ రెడ్డికి తప్పుడు సమాచారం అందిస్తున్నారని పేర్కొన్నారు. గ్రూప్ -1 మెయిన్స్కు 1:100 పిలవాలి.. దాంతో పాటు గ్రూప్-2, 3 పోస్టులను పెంచాలి. డీఎస్సీని మూడు నెలల పాటు వాయిదా వేసి 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

### ధర్నా చేస్తూనే స్పృహ కోల్పోయిన ఓ యువతి

అశోక్నగర్లో ధర్నా చేస్తూనే ఓ నిరుద్యోగ యువతి స్పృహ కోల్పోయారు. ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు. ఉద్యోగ నియామకాల విషయంలో కాంగ్రెస్ మాట తప్పిందని ఆమె ధ్వజమెత్తారు. ధర్నాలు చేసి అలసిపోతున్నామని చనిపోయే పరిస్థితి ఏర్పడినా కూడా ఈ ప్రభుత్వం మొండిగావ్యవహరిస్తోందనిఆ యువతి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నార్సింగిలో తుపాకీ మిస్ ఫైర్.. బెడ్రూంలోకి దూసుకెళ్లిన బుల్లెట్

**తెలంగాణ వీణ,హైదరాబాద్,జూలై 13:** నార్సింగి పరిధిలోని బైరాగిగూడలో ఊహించని ఘటన చోటు చేసుకుంది. ఆర్క్ అద్వైత అనే అపార్ట్మెంట్లోకి బుల్లెట్ దూసుకెళ్లింది. ఆ అపార్ట్మెంట్లోని ఐదో అంతస్తులో ఉన్న ఓ ఇంటి బెడ్రూంలోకి బుల్లెట్ దూసుకెళ్లడంతో ఇంట్లో ఉన్నవారంతా తీవ్ర భయాందోళనకు గురయ్యారు. బుల్లెట్ వేగానికి కిటికీ అద్దం పగిలిపోయింది. అయితే ఆ సమయంలో బెడ్రూంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.ఇంటి యజమానుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. బెడ్రూంలో పడ్డ బుల్లెట్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆర్మీ ఫైరింగ్ రేంజ్లో ఆర్మీ జవాన్లు ఫైరింగ్ చేస్తుండగా తుపాకీ మిస్ ఫైర్ అయింది. ఆ బుల్లెట్ ఆర్క్ అద్వైత అపార్ట్మెంట్ ఐదో అంతస్తులోని బెడ్రూంలోకి దూసుకెళ్లినట్లు పోలీసులు నిర్ధారించారు.

# త్వరలో అన్ని జిల్లా కేంద్రాలకు ఏసీ బస్సులు..

**- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**తెలంగాణవీణ,హైదరాబాద్,జూలై13: నల్గొండ:** రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డితో కలిసి ఆయన .నల్గొండ-హైదరాబాద్ మధ్య నాన్స్టాప్ ఏసీ, 3 డీలక్స్ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. కొత్తగా 1000 బస్సులు కొన్నామని, మరో 1500 బస్సులకు ఆర్డర్ ఇచ్చినట్లు చెప్పారు. దసరా లోపు నల్గొండ జిల్లాకు 30 ఎక్స్ప్రెస్, 30 లగ్జరీ బస్సులు ఇస్తామని పేర్కొన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం డీఏ ఇచ్చామన్నారు. రూ.280 కోట్ల బకాయిల్లో రూ.80 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. మిగిలిన రూ.200 కోట్లను నెలాఖరులోగా చెల్లిస్తామని తెలిపారు. ఆర్టీసీలో 3,035 ఉద్యోగ నియామకాలు చేపట్టామన్నారు. ప్రతి నియోజకవర్గ కేంద్రం నుంచి లగ్జరీ బస్సులు నడుపుతామన్నారు. అన్ని జిల్లా కేంద్రాల నుంచి ఏసీ బస్సులు ప్రారంభిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఇచ్చిన హామీ ప్రకారం మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి తెలిపారు. త్వరలో నల్గొండ జిల్లాకు మరిన్ని బస్సులు తెస్తామన్నారు. కొత్త బస్సుల్లో నల్గొండకు 100 కేటాయించాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి

**- ఐదు గ్రామాలకు అందుబాటులో కంటైనర్ ఆసుపత్రి**
**- తెలంగాణ రాష్ట్రం కొనే తొలి కంటైనర్ ఆసుపత్రి**
**(ఆరోగ్య ఉప కేంద్రం)నీ ప్రారంభించిన మంత్రి**



**తెలంగాణ వీణ,తాడ్వాయి,జూలై13:** ఏజెన్సీ ప్రాంతంలో సీజనల్ వ్యాధులు పై ప్రత్యేక దృష్టి తో ఐదు మారుమూల గ్రామాల కోసం రాష్ట్రంలోనే తొలి కంటైనర్ ఆసుపత్రి ( ఆరోగ్య ఉప కేంద్రం )ను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు.శనివారం తాడ్వాయి మండలం పోచాపూర్ గ్రామాలలో లో ఏర్పాటు చేసిన తొలి కంటైనర్ ఆసుపత్రి ( ఆరోగ్య ఉపకేంద్రం) ని మంత్రి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పీ శబరీష్ , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ మారు మూల ప్రాంతంలోని గుట్టలపై ఐదు గ్రామాల ప్రజలు నివాసిస్తున్నారని , ఆరోగ్య సమస్యలు వస్తె అనేక ఇబ్బందులు పడుతున్నారని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ప్రత్యేక చొరవ తో రాష్ట్రంలోని తొలి కంటైనర్ ఆసుపత్రిని ఏర్పాటు చేశామని తెలిపారు. నాలుగు పడకల కోసం సుమారు రూ.7 లక్షల వ్యయంతో దీన్ని రూపొందించామని, రెండు రోజుల క్రితం హైదరాబాదు నుంచి ప్రత్యేక వాహనంలో తీసుకొచ్చి పోచాపూర్ గ్రామం లో ఏర్పాటు చేశామని అన్నారు.ఈ కంటైనర్ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స నిమిత్తం నాలుగు బెడ్స్ , మందులు ఏర్పాటు చేశామని ఒక ఏఎన్ఎం ఒక ఆశా కార్యకర్త విధులు నిర్వర్తిస్తారని పేర్కొన్నారు. అనంతరం పోఛాపూర్లో ఏర్పాటుచేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో మాట్లాడారు.స్థానిక నాయకుడు మంకిడి ప్రశాంత్ మాట్లాడుతూ మా ఐదు గ్రామాల పరిధిలో కొంత మంది రైతులకు పోడు భూములకు పట్టాలు రాలేదని, కొంతమంది రైతులు రెవెన్యూ పట్టాలు రావాలని తెలిపారు. కొడిశల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు సమయపాలన పాటించాలని, డిప్యూటేషన్ రద్దు చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉండునట్లు చూడాలని తెలిపారు. అనంతరం మంత్రి సీతక్క , జిల్లా కలెక్టర్ పోచపూర్ లోని మినీ గురుకులం ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు, అందుతున్నాయా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని పిల్లలకు అందించే ఆహారంలో నాణ్యత పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, ప్రత్యేక అధికారి అల్లెం అప్పయ్య, స్థానిక తాసిల్దార్ తోట రవీందర్, ఎంపీడీవో సుమన వాణి, ములుగు ఎన్పీడీసీఎల్ డీఈ పులుసం నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్

(మొదటి పేజీ తరువాయి)

పేరుకుపోయాయనీ అన్నారు,పాత బకాయిలపై ఎలా ముందుకెళ్లాలనే అంశాన్ని పరిష్కరించే బాధ్యత మంత్రి శ్రీధర్ బాబుకు అప్పగిస్తున్నామని పేర్కొన్న ముఖ్యమంత్రి,ఈ అకాడామిక్ ఇయర్ నుంచి ఆన్ టైమ్లో ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు.ఫీజు రీయింబర్స్ మెంట్ పై మీకు ఎలాంటి అనుమానం అక్కర్లేదని ,ఫీజు రీయింబర్స్ మెంట్ పై త్రిముఖ వ్యూహంతో మా ప్రభుత్వం ముందుకు వెళుతుందని పేర్కొన్నారు.దేశంలో, ప్రపంచంలో గొప్ప నిర్మాణాలన్నీ ఇంజనీర్లు సృషించినవే అని,మానవనిర్మిత అద్భుతాలన్నీ ఇంజనీర్లు ఆవిష్కరించినవే ,ఇంజనీరింగ్ కాలేజీలు నిరుద్యోగులను ఉత్పత్తి చేసే కర్మాగారంగా మారకూడదని అన్నారు, ఇంజినీరింగ్ కాలేజ్లు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి దేశ భవిష్యత్తును నిర్మించేలా ఉండాలని ,అందుకు కావాల్సిన సాయాన్ని అందించేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ,కేవలం ఉద్యోగాలను సృష్టించే సంస్థలుగా కాదు. దేశానికి మేధావులను అందించే సంస్థలుగా ఇంజనీరింగ్ సంస్థలు ఉండాలి.ఇంజనీరింగ్ లో కేవలం కంప్యూటర్ సైన్స్ పైనే కాదు. సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ లాంటి అన్ని రకాల కోర్సులనూ ప్రోత్సహించాలి.స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా, టాటా భాగస్వామ్యంతో రూ.2400 కోట్లతో ప్రభుత్వం ఐటీఐల రూపురేఖలు మారుస్తోంది.ఫార్మా, ఐటీ తరువాత ఆర్టిఫిషియల్ ఇంటలీజెన్స్, ప్రపంచాన్ని నడిపించబోతోంది.యువత కోసం త్వరలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నాం.ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం.మా ప్రభుత్వానికి భేషజాలు లేవు. నిరుద్యోగులకు మేలు జరిగేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయి.నోటిఫికేషన్ల ప్రకారమే ప్రభుత్వం పరీక్షల నిర్వహణలో ముందుకెళుతోంది.పదేళ్లు ఉద్యోగాల భర్తీ చేయాలని నిరుద్యోగ యువత కొట్లాడింది కానీ. ఇప్పుడు పరీక్షల వాయిదా కోసం కొన్ని రాజకీయ శక్తులు, కొన్ని కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు ఆమరణ దీక్షలు చేస్తున్నారు,త్వరలోనే జాబ్ క్యాలెండర్ ను తీసుకురాబోతున్నాం.యూపీఎస్సీ తరహాలో ప్రతీ ఏటా క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేస్తాం.విద్యాసంస్థలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారకూడదు అనేదే మా ప్రభుత్వ విధానం.మేం అధికారంలోకి వచ్చిన మొదటి 30రోజుల్లోనే 30వేల ఉద్యోగాలు భర్తీ చేసాం.ఆర్థిక భారం, ఇతర సమస్యలు ఉన్నా. ఒక్కొక్కటి పరిష్కరించుకుంటూ మా ప్రభుత్వం ముందుకు వెళుతోందని పేర్కొన్న తెలిపిన ముఖ్యమంత్రి ఈ కార్యక్రమంలో జె ఎన్ టి యు వి సి,రిజిస్ట్రార్ లతో పాటు,ప్రొఫెసర్ లు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్లో చేరిన బిఆర్ఎస్ ఎంఎల్ఏ

**తెలంగాణ వీణ,హైదరాబాద్,జూలై13:** మరో బిఆర్ఎస్ ఎంఎల్ఎ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆ పార్టీ దెబ్బ దెబ్బ తగులుతోంది. బిఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఎ అరికెపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో అరికెపూడి గాంధీ కాంగ్రెస్ తీర్థం పుచుకున్నారు. అరికెపూడి గాంధీకి రేవంత్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరిన ఎంఎల్ఎ సంఖ్య తొమ్మిదికి చేరింది. బిఆర్ఎస్ ఎంఎల్ఎలు తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, దానం నాగేందర్, సంజయ్ కుమార్, కాలె యాదయ్య, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అరికపూడి గాంధీతో పాటు పలువురు కార్పొరేటర్లు నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ రెడ్డి, నార్నె శ్రీనివాస్లు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్లో చేరారు.



# నిరుద్యోగులకు నిరాశే మిగిలింది: ఎంపి ఈటల రాజేందర్

(మొదటి పేజీ తరువాయి)

సానుకూలంగా స్పందించాలని ఈటల రాజేందర్ కోరారు.రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారని అన్నారు. వీరంతా ఉన్నత చదువులు చదివిన వారని తెలిపారు. వీరికి ఏజెన్సీల ద్వారా జీతాలు అందిస్తున్నారని, ఈఎస్ఐ, పిఎఫ్, జిఎస్టి పోయిన తర్వాత రూ.9 వేలు కూడా రావడం లేదని తెలిపారు. వీరు అడుగుతున్న డిమాండ్లు పెద్దవి కావని అన్నారు. డిపార్టుమెంట్ నేరుగా జీతాలు ఇవ్వాలనీ కోరుతున్నారని అన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు భద్రత కల్పించాలని కోరారు. నెల వారీగా జీతాలు ఇవ్వాలని, ఉద్యోగం తీసివేయకుండా భద్రత కల్పించాలని ఎంపీ పేర్కొన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్, హెల్త్ కార్డులు కల్పించాలని కోరారు. ప్రభుత్వం స్పందించాలని ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ద

# ఇక అన్నీ సవాళ్లే !

(మొదటి పేజీ తరువాయి)

అటు బిజెపికి, ఇటు ప్రతిపక్ష ఇండియా వేదికకు ఈ ఎన్నికలు తొలి అగ్నిపరీక్షగా నిలవబోతున్నాయి. ఇక వచ్చే సంవత్సరం ప్రారంభంలో రాజధాని ఢిల్లీలో ఎన్నికలు జరుగుతాయి. అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా ద్వయం నుండి బిజెపి గట్టి పోటీని ఎదుర్కోవాల్సి ఉంటుంది. వచ్చే ఏడాది సెప్టెంబరులో బీహార్లో శాసనసభ ఎన్నికల సమరం జరుగుతుంది. ఆయా రాష్ట్రాల్లో విజేతలు 2029 లోక్సభ ఎన్నికల సమరానికి రెట్టించిన ఉత్సాహంతో అడుగులు వేస్తారు.**చట్ట సవరణలు ఈజీ కాదు...** ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీకి ఆది నుండే సవాళుమొదలయ్యాయి. చట్ట సవరణల విషయంలో బిజెపి తన వైఖరిని మార్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మిత్రపక్షాలు, ప్రతిపక్షాలతో సర్దుకుపోవాల్సి వస్తుంది. మందబలంతో కీలక బిల్లులకు ఆమోదం పొందిన అప్పటి శకం ముగిసింది. ఇకపై అలా సాగకపోవచ్చు. సార్వత్రిక ఎన్నికల్లో 400కు పైగా స్థానాలు సంపాదిస్తామని మోడీ మొదలు బిజెపి నేతలందరూ బల్లగుద్ది చెప్పడంతో ప్రజల్లో రాజ్యాంగంపై అభద్రత నెలకొంది. రాజ్యాంగ సవరణలు చేయాలని ప్రభుత్వం ఇప్పుడు భావించినా అనేక అవరోధాలు తప్పవు. ప్రతిపక్షాలను కూడా విశ్వాసంలోకి తీసుకోవాల్సి వస్తుంది. అంటే మోడీ శకంలో బిజెపి రాజకీ యాల మౌలిక నిర్మాణంలో మార్పులు తప్పవన్న మాట.**వారి నుంచి తీవ్ర వ్యతిరేకత..** పార్లమెంట్ తొలి సమావేశాలను గమనిస్తే మున్ముందు యుద్ధ వాతావరణం తప్పకపోవచ్చన్న అభిప్రాయం కలుగుతోంది. అధికార, ప్రతిపక్షాలు ఇరువైపులా మోహరించాయి. దేనిపైనా ఏకాభిప్రాయం కుదరలేదు. ఎవరూ పట్టువిడుపులు ప్రదర్శించలేదు. నూతన ప్రభుత్వం రాజకీయ సవాళ్లను ఎదుర్కొంటున్న నేపథ్యంలో మోడీ కోసం 'జై జవాన్, జై కిసాన్' నినాదం ఎదురు చూస్తోంది. గత రెండు దశాబ్దాల కాలంలో ఆయన తనకు తాను రైతులు, సైనికుల ఛాంపియన్గా ప్రచారం చేసుకున్నారు. ఈ రెండు తరగతుల వారు ఎక్కువగా నివసిస్తున్న ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, హర్యానా, పంజాబ్ రాష్ట్రాల్లో బిజెపికి ఘోర పరాజయాలు ఎదురయ్యాయి.అన్నదాతల ఆదాయాన్ని 2022 నాటికి రెట్టింపు చేస్తానని మోడీ ఇచ్చిన హామీ నీటి మూటగానే మిగిలిపోయింది. వ్యవసాయ చట్టాలు రైతుల ఆగ్రహానికి గురయ్యాయి. ఎస్బిఐకి చెందిన ఆర్థిక పరిశోధనా విభాగం ఈ వారంలో విడుదల చేసిన నివేదిక వ్యవసాయంపై ఓ దారిచూపింది. కనీస మద్దతు ధరల విధానం చాలా తక్కువమంది రైతులకే మేలు చేస్తోందని, వ్యవసాయోత్పత్తిలో దాని వాటా ఆరు శాతం కంటే ఎక్కువగా ఏమీ లేదని ఆ నివేదిక తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది వేచి చూడాలి.**తొందరపాటు చర్యలతో చేటు...** మోడీపై సైనికులు, వారి కుటుంబాల నుండి కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రభుత్వం తీసుకున్న అహంకారపూరితమైన నిర్ణయాలు, తొందరపాటు చర్యలే దీనికి కారణం. త్రివిధ దళాల్లో ఉద్యోగుల నియామకం కోసం ప్రవేశపెట్టిన అగ్నివీర్ పథకం తీవ్ర విమర్శను చవిచూసింది. వ్యవసాయ చట్టాల మాదిరిగానే దీనిపై కూడా పెద్దగా ప్రభుత్వం చర్చ జరపలేదు. తాజాగా తీసుకొచ్చిన అగ్నిపథ్ పథకం మరింత గందరగోళాన్ని సృష్టించింది. ఉదాహరణకు ఒకే బంకర్లో అగ్నివీర్ కింద, అగ్నిపథ్ కింద ఎంపికైన సైనికులు ఉన్నారనుకుందాం. శత్రువుల బాంబు దాడిలో వారు చనిపోయారనుకుందాం. అప్పుడు వారికి వేర్వేరుగా నష్టపరిహారం చెల్లించడం ఎలా సమర్థనీయం?**అంత తేలిక కాదు...** పూర్తి సంఖ్యాబలం లేనప్పుడు, ప్రతిపక్షాల నుండి ముప్పేట దాడి జరుగుతున్నప్పుడు బిజెపి నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం సవాళ్లను ఎదుర్కోవడం, సమస్యలను పరిష్కరించడం అంత తేలిక కాదు.

## తాండ్ర అమరావతికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తెలంగాణ వీణ, యాదగిరిగుట్ట:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల మాజీ ఎంపీపీ తాండ్ర అమరావతి ఈరోజు ఉదయం గుండె పోటుతో మృతిచెందరు.దీంతో ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గుండాల మండలం మరిపడిగా గ్రామంలో అమరావతి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అమరావతి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.బీర్ల ఐలయ్య తో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండేం సంజీవ రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఈరసారపు యదగిరిగౌడ్,మధుసూదన్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బొందుగుల గ్రామంలో పర్యటించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య







**తెలంగాణ వీణ, యాదగిరిగుట్ట:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం బొందుగుల గ్రామంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శనివారం రోజు పర్యటించారు.బొందుగుల గ్రామంలో సిసిరోడ్లను ప్రారంభించి,పాటశాలలో విద్యార్థులకు మాజీ కార్పొరేటర్ గోళ్ళూరి అంజయ్య ,వారి మిత్రుల యొక్క ఫౌండేషన్ ధ్వారా సుమారు 90 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 25కిలోల బియ్యాన్ని పంపిణీ చేశారు.ఆ తర్వాత క్రైస్తవుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొని చర్చి భవనానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతి నక్షత్రం పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి: ఈఓ భాస్కరరావు..

**తెలంగాణ వీణ, యాదగిరిగుట్ట:** శ్రీ స్వామి వారి జన్మనక్షత్రం స్వాతి నక్షత్రం రోజున గిరి ప్రదక్షణ చేయు అనవాయితి అనాధిగా వచ్చుచున్నది. భక్తులలో భక్తిభావం పెంపొందించేందుకు మరియు గిరిప్రదక్షణ చేసే వారి సంఖ్య పెంచుటకు గాను తేది.15.07.2024 సోమవారం రోజున స్వాతి నక్షత్రం పురస్కరించుకొని తెల్లవారు జామున గం.6.05నిలకు కొండక్రింద వైకుంఠ ద్వారం నుండి ప్రారంభించి తిరిగి వైకుంఠ ద్వారం వరకు గిరిప్రదక్షణ కార్యక్రమము ఏర్పాటుచేశము. కావున గిరిప్రదక్షణ కార్యక్రమములో శాసనసభ్యులు, ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య మరియు ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొనుచున్నారు. గిరిప్రదక్షణ కార్యక్రమం అనంతరం ఈ దేవస్థాన పరిసర ప్రాంతములలో పచ్చదనం అభివృద్ధి చేయుటకు గాను స్థానిక శాసనసభ్యులు మరియు ప్రభుత్వవిప్ వారి సూచనల మేరకు కొండక్రింద గిరిప్రదక్షణ మార్గంనకు ఇరుప్రక్కన, గోశాల ప్రాంతములలో, దేవస్థాన వసతి గదుల వద్ద, సంస్కృత పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటుటకు వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించబడుతుందని.కావున, కార్యక్రమమంలో ఉద్యోగ సిబ్బంది, వర్తకసంఘం, స్థానికులు, భక్తులు అందరూ కూడా అధిక సంఖ్యలో దైవ కార్యములో పాల్గొనాలని దేవస్థానం ఈవో భాస్కర్ రావు తెలిపారు.

# గ్రామైక్య సంఘ మహిళా కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దొంతి

**తెలంగాణ వీణ,నర్సంపేట,జూలై13:** మండలం లోని దీక్షకుంట గ్రామం నందు గణేష్ మరియు విగ్నేశ్వర గ్రామైక్య సంఘాల మహిళా కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని అందులో భాగంగా మీకు కేటాయించిన అన్ని రకాల రుణాలను సద్వినియోగం చేసుకొని గేదెలు, కోళ్లు, మేకలు,గొర్రెలు కొనుగోలు చేయడంతో పాటు వ్యాపార కార్యక్రమాలు కూడా చేయాలని యూనిఫామ్ కుట్టడంలో దీక్షకుంట గ్రామం ముందున్నందున ఒక మహిళకి నెలకి 15000 రూపాయల ఆదాయం వచ్చే విధంగా కార్యక్రమాన్ని తీసుకొని ముందుకు వెళ్తామని




అదేవిధంగా మహిళలు తీసుకున్న రుణాలను సక్రమంగా వినియోగించుకొని అభివృద్ధి పథంలో ముందుకు నడవాలని తెలియజేయడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో బ్యాంకు లింకేజీ నుండి కీర్తన, కావ్య మరియు ఇందిరా గ్రూపులకు 15 లక్షల రూపాయల చొప్పున మొత్తం 45, లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ రుణం సాంక్షన్ కాపీని మహిళలకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, రావుల హరీష్ రెడ్డి, ఎంపీడీవో వీరేష్ గౌడ్,దీక్షకుంట స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ ఏఈ రాజకుమార్, టీపీసీసీ సభ్యులు డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ పెండ్యాల హరిప్రసాద్, ఏపీవో , ఏపిఎం ,సీసీలు,వివోఏ,లు వివో లీడర్లు అందరూ మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# పెద్ది మతి స్థిమితం లేని వ్యాఖ్యలు చేయద్దు

**- భూక్య మోహన్ నాయక్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు**

**తెలంగాణ వీణ,చెన్నారావుపేట,జూలై13:** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు భూక్య మోహన్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..పెద్ది మతి స్థిమితం లేకుండా వ్యాఖ్యలు చేయడం ఆయన స్థాయికి తగదు అని తెలియజేశాడు అలాగే 16 చింతల గ్రామంలో జరిగిన జంట హత్యలు దారుణమని క్షమించరాని నేరమని నిందుతున్ని కఠినంగా శిక్షిస్తుందని అన్నారు..కాంగ్రెస్ పార్టీ బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హామీ ఇచ్చారని అన్నారు..మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గతంలో జరిగిన సంఘటనలుగుర్తు చేసుకోవాలని ఆయన అన్నారు.మీ ప్రభుత్వంలో చేసిన పనులకు సకాలంలో బిల్లులు రాక ఇదే మండలం అమృతండా కి చెందిన గిరిజన యువ నాయకుడు ఆత్మహత్య చేసుకుంటేపరామార్శకు వచ్చిన ఆనాటి ఎమ్మెల్యే పెద్ది బాధిత కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని చెప్పి హామీ ఇచ్చి జాడ లేకుండా పోయిన విషయం మండల ప్రజలకు తెలుసునని అన్నారు.కాకతీయ యూనివర్సిటీ లో విద్యార్థి చనిపోతే కానీసం పరమార్శకు వెళ్ళలేదని ఆయనగుర్తుచేశారు. మానాయకుడు ప్రజల్లో ఉండే నాయకుడని హత్య జరిగిన రోజున ఎమ్మెల్యే దొంతి ప్రభుత్వ కార్యక్రమాల్లో ఉండి ఆలస్యం అయితే మాజీ



ఎమ్మెల్యే అవాక్కులు చెవాకులు మాట్లాడి పోయాడని కేవలం రాజకీయ లబ్ది కోసం ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని ఆయన హెచ్చరించారు..ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మా నాయకులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అండగా వుంటారని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ దళిత గిరిజనులకు అండగా ఉండే పార్టీ అని కాంగ్రెస్ పార్టీ చేసే అభి వృద్ధి చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే మతి లేకుండా మాట్లాడటం తగదు అని ఉపాధ్యక్షులు భూక్య మోహన్ నాయక్ అన్నారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పుంజాల అలేఖ్య వినయ్‌కి ఘన సన్మానం



**తెలంగాణ వీణ,కేసముద్రం,జూలై13:** తెలంగాణ సంగీత నాటక అకాడమీ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన పుంజాల అలేఖ్య వినయ్ కుమార్ ను శుక్రవారం సాయంత్రం హైదరాబాదులోని రవీంద్రభారతిలో కేసముద్రం మున్నూరు కాపు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. మున్నూరు కాపు సంగం రాష్ట్ర కార్యదర్శి చందా గోపి మండల మున్నూరు కాపు సంఘం మండలం మున్నూరు కాపు సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు బనిశెట్టి వెంకటేష్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం కోశాధికారి సింగంశెట్టి ఏకాంతం (చంటి) అయ్యగారి పల్లి గ్రామ మాజీ సర్పంచ్ మామిడి శోభన్ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు మామిడి అశోక్ ,సారంగం బనిశెట్టి లోకేష్‌లు పాల్గొని ఆమెను ఘనంగా సన్మా నిస్తూ అభినందనలుతెలియజేశారు.భవిష్యత్తులో ఇంకెన్నో గొప్ప పదవులు చేపట్టాలని వారు కోరారు.

## వాసవి మాత ఆలయంలో ఘనంగా శాఖంభారి ఉత్సవం

**తెలంగాణ వీణ,తొర్రూర్ రూరల్,జూలై13:** ఆషాడ మాసం సప్తమి తిధి ని పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తొర్రూర్ పట్టణం లోని శ్రీ వాసవి మాత ఆలయం లో ఘనంగా శాఖంభారి ఉత్సవం కార్యక్రమం నిర్వహించారు అమ్మవారి మూల విరాట్టు ను గర్భాలయం ను పలు రకాల కూరగాయలతో ప్రత్యేక అలంకరణ చేసారు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చా సురేష్ 47వ జన్మదినం పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు చేసారు అలంకరణ నిమిత్తం కూరగాయలు ప్రసాదం వితరణ చేసారు భక్తుల గోత్ర నామర్చన అశ్టోత్తరా శతనామావలి నిర్వహించి తీర్ధ ప్రసాద భక్తులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు వజీనేపల్లి అనిల్ కుమార్ దీప చలువాది సత్యనారాయణ, అనుపమ, వుప్పాల నాగేశ్వర్ రావు,ఇమ్మడి రాంబాబు మచ్చ సురేష్, సుచరిత, కళావతి, ఖ్యాతి,ఉమారాణి,చంద్రయ్య సంధ్య,సౌమ్య దామోదర్ శ్రీనివాస్, కళా, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



## పెద్దవంగరలో పడకేసిన పారిశుధ్యం

- ఎక్కడ కానరాని శానిటైజేషన్
- పాలన గాలికి వదిలేసి స్వంత పనులు చేసుకుంటున్న అధికారులు
- కాసులు వచ్చే వాటికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్న అధికారులు



**తెలంగాణ వీణ,పెద్దవంగర,జూలై13:** పెద్దవంగర మండల కేంద్రం లో వర్షం పడితే జలమయం అవుతున్న సిసి రోడ్లు.రెండవ వార్డు, ఎస్సీ కాలనీ, పశు వైద్యశాల సమీపంలోని సిసి రోడ్లు నిర్మించి సైడ్ కాల్వల నిర్మాణం చేపట్టకపోవడంతో వర్షపు నీరు సీసీ రోడ్డుపై ప్రవహిస్తూ లోతట్టు ప్రాంతాలలో గుంతలలో నిల్వ ఉంటూ ఇళ్లలోకి చేరుతుంది. వర్షపు నీరు నిలవడంతో దోమలు వృద్ధి చెంది,దుర్గందపు వాసన వస్తుంది. దీంతో సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని కాలినీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది వర్షం నీటిని తొలగించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా శానిటైజేషన్ చేయాలి. కానీ అలా ఎక్కడ జరగడం లేదు. చిన్నపిల్లలు పాఠశాలకు వెళుతున్నప్పుడు ఈ సీసీ రోడ్లపై నిల్వ ఉన్న నీటిని దాటడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు పలుమార్లు విన్నవించినా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సిసి రోడ్లపై నిల్వ ఉన్న వర్షపు నీటిని తొలగించి సమస్యను పరిష్కరించాలని ప్రజలకు కోరుతున్నారు.

## అవుతాపురం గ్రామ నరసింహ మూర్తికి డాక్టరెట్



**తెలంగాణ వీణ,పెద్దవంగర,జూలై13:** పెద్దవంగర మండల అవుతాపురం గ్రామం వాసికి డాక్టరెట్ చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ లో కామర్స్ మరియు బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో రీసెర్చ్ స్కాలర్ పి ఎల్ నరసింహా మూర్తి కి డాక్టరేట్ ప్రదానం చేశారు. అతను ప్రొఫెసర్ పి.రాజేందర్ కామర్స్ మరియు బిజినెస్ మేనేజ్మెంట్ విభాగాధిపతి పర్యవేక్షణలో కస్టమర్ పర్సెప్షన్ టూవర్డ్స్ డిజిటల్ బ్యాంకింగ్ –ఏ సెలెక్ట్ స్టడీ పై పరిశోధన చేశారు. వీరు ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుజురాబాద్ లో,వైస్ ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్నారు.వీరు మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం అవుతపురం వాస్తవ్యులు. వీరికి డాక్టరేట్ ప్రదానం పై యునివర్సిటీ కులపతి పురుషోత్తం రెడ్డి ,చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సాత్విక రెడ్డి , రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ క్రిస్టోఫర్,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రవీందర్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ ప్రొఫెసర్ జగదీశ్వర్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ డీన్ ప్రొఫెసర్ ప్రతాప్ ,డీన్ అడ్మినిస్ట్రేషన్ రాజు, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ రాంబాబు పాల్గొని అభినందించారు. వీరిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా దేవి గారు,ఐ క్యూ ఎ సి కోఆర్డినేటర్ దినకర్ అకడమిక్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ , ఇతర అధ్యాపకులు అభినందించారు.

## భగవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటిలేదు

**- రామకోటి రామరాజు సేవలు అమోఘం**


**- కృష్ణాలయ అధ్యక్షులు యెలగందుల రాంచెంద్రం**



**తెలంగాణ వీణ,(సిద్దిపేట జిల్లా) జూలై 13 :** సిద్దిపేట్ జిల్లా గజ్వేల్ రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాలు, స్వామి శేషవస్త్రాలను శనివారం నాడు కృష్ణాలయం అధ్యక్షులు యెలగందుల రాంచంద్రం బాలమణి దంపతులకు అందజేయడం జరిగింది.ఈ సందర్బంగా రామకోటి రామరాజును కృష్ణాలయం అధ్యక్షులు యెలగందుల రామచంద్రం ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ భగవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటి లేదన్నాడు. నేడు రామకోటి రామరాజు రామ నామమే ఎక లక్ష్యంగా భావించి చేస్తున్న సేవ అమోగమన్నాడు. అయన సేవకు భక్తిరత్న జాతీయ పురస్కారం రావడం ఆనందంగా ఉందన్నాడు.

## మొదలైన ఆషాడ పాండురంగ స్వామి ఉత్సవాలు





**తెలంగాణ వీణ, సిద్దిపేట జిల్లా:** మర్కుక్ మండలం భవనందాపూర్ గ్రామంలో శ్రీ పాండురంగ ఆశ్రమంలో 93వ ఆషాడ ఉత్సవాలు ఈనెల 16, 17,18 వ తేదీలలో జరగనున్నాయి.ఈ ఉత్సవాలని ఆశ్రమ పెద్దలు గురువులు అప్పల సత్యనారాయణ శర్మ, అప్పల విఠల్ శర్మ, అప్పల రసరాజ శర్మ,మదునూరి వెంకటరామ శర్మ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి అని అన్నారు. శనివారం రోజున శ్రీ శ్రీ యతీవర భావానంద భారతి స్వామి పాదుక పూజ అభిషేకం,పుష్పార్చన పూజలు చేయడం జరిగిందన్నారు. మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి 17వ తేదీ రోజున తొలిఏకాదశి పురస్కరించుకొని స్వామివారికి విశిష్ట పూజలు అఖండ భగవనామము కార్యక్రమాలు జరుగుతాయని పండితులు వెంకట రామశర్మ అన్నారు. దాదాపు 300 గ్రామాల నుండి విచ్చేసిన భక్తులు రామనామ జపం చేయడం విశేషంగా చెప్పుకోవచ్చు అని ఆలయ పండితులు చెప్పారు.18వ తేదీ రోజున ద్వాదశి అన్నపూజ అఖండ అన్నప్రసాద ఉతరణ కార్యక్రమం జరుగును అని ఆశ్రమ పూజారులు తెలిపారు.

## మర్కుక్‌లో వివిధ వ్యాపారస్తులు కమిటీ ఏర్పాటు

**తెలంగాణ వీణ, సిద్దిపేట జిల్లా:** సిద్దిపేట జిల్లా,మర్కుక్ మండల్, మర్కుక్ మండలంలో వివిధ వ్యాపారుల యాజమాన్యం ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. చిరు వ్యాపారుల సముదాయంలో షాప్స్ అసోసియేషన్ మండలి ఏర్పాటు చేయగా పాములపర్తి గ్రామానికి చెందిన ఉప్పరిమైపాల్ ని అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడు ఉప్పరి మైపాల్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న దుకాణాల యాజమాన్యానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని కొనియాడారు అదే విధంగా తమకు ఎటువంటి ఆపద వచ్చిన సకాలంలో పరిష్కరిస్తానని తమ వంతు సహాయాన్ని కూడా చేస్తానని హామీ ఇచ్చాడు.ఈ కార్యక్రమంలో వివిధ దుకాణాల షాప్స్ యజమానులు, రాళ్ల బండి ఆంజనేయులు, మర్క నాగరాజు, చేబర్తి రాజు, స్టూడియో నరసింహులు, లింగని బిక్షపతి, దుబ్బాసిబాలకృష్ణ,రాజు, బత్తిని ప్రభాకర్, పాల్గొనడం జరిగింది.



# భవన్స్ కళాశాలలో అంగరంగ వైభవంగా " ప్రజ్వలితే " కార్యక్రమం

**- విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి: ప్రిన్సిపల్ జి.ఏస్.వి.అర్.కే.చౌదరి**





**తెలంగాణ వీణ,మల్కాజిగిరి:** విద్యార్థులు ఎల్లప్పుడూ వెలిగే రత్నాలుగా ఉండాలని, క్రమశిక్షణతో వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని భవన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎస్.వి.అర్.కే.చౌదరి పేర్కొన్నారు. శనివారం డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం "ప్రజ్వాలితే " పేరుతో ఫ్రెషర్స్ డే ను నిర్వహించారు. ఎల్ వి కమలాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ జి ఎస్ వి ఆర్ కె చౌదరి విచ్చేసి మాట్లాడుతూ ప్రజ్వలితే అంటే వెలిగే రత్నాలు అని, విద్యార్థులు వెలిగే రత్నాలుగా క్రమశిక్షణతో తమ విద్యాభ్యాసాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ ఫ్రెషర్స్ డే విద్యార్థులు ఆనందించేదగ్గ విషయమని పేర్కొన్నారు. జ్యోతి ప్రజ్వల అనంతరం విద్యార్థులు చేపట్టిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. డాన్స్ లో తమ ప్రతిభ చూపెట్టిన విద్యార్థులకు బెస్ట్ పర్ఫార్మర్ గా కళాశాల ప్రిన్సిపాల్ వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కమల దేవి, కోఆర్డినేటర్ దివ్య రేఖ, అన్ని విభాగాల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లాలాపేట చంద్రబాబు నాయుడు నగర్ బస్తీలో శిధిలావస్థలో ఉన్న వాంబే గృహాలను పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి


**- చంద్రబాబు నాయుడు నగర్ బస్తి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.. కేంద్ర మంత్రి**



**తెలంగాణ వీణ, తార్నాక:** లాలాపేట్ చంద్రబాబు నాయుడు నగర్ బస్తీ వాసుల కోసం పక్కా ఇండ్ల ను నిర్మిస్తానని కేంద్రమంత్రికిషన్ రెడ్డి హామీనిచ్చారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం హైదరాబాద్ లో కొత్తగా ఒక్క ఇళు కట్టలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటి వరకు ఇండ్ల నిర్మాణంపై ఏలాంటి స్పష్టత లేదని కేంద్ర బొగ్గు గనుల శాఖా మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బస్తీ సీనియర్ నాయకులు కోళ్ల వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కిషన్ రెడ్డి హాజరై బస్తీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్తీ వ్యవస్థాపక అధ్యక్షులు కోళ్ల వెంకటేష్ యాదవ్ అభ్యర్థన మేరకు ఆక్కడ శిధిలావస్థలో చేరిన వాంబే గృహాలను పరిశీలించారు. ఇండ్ల పెచ్చులూడిపడి గాయపడ్డ పలువురిని పరామర్శించారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై దాదాపు 7 నెలలు కావస్తున్నా పేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇళ్ల, సింగిల్ బెడ్రూం ఏ ఇళ్లు కడతారాలో ఆలోచన చేసే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. చూద్దాం వారు ఏలాంటి ఇండ్ల కడతారో అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలపై కేంద్ర మంత్రికి వినతి పత్రాలను సమర్పించారు. బస్తీ వ్యవస్థాపక అధ్యక్షులు కోళ్ల వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో చంద్రబాబునగర్లో జరిగిన కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి, శ్యామసుందర్ గౌడ్, మేకల సారంగపాణి, అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, పోచయ్య యాదవ్, శ్రీనివాసాచారి, ఉపేందర్ యాదవ్, రాము వర్మ, వీరన్న, సంపత్, కరుణాకర్, కిరణ్ గౌడ్, కృష్ణ, ప్రకాష్ గౌడ్, అంజి, కృష్ణ ముదిరాజ్, గోవర్ధన్, ఆకుల శ్రీనివాస్, కొన్నే సంపత్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# నారాయణ విద్యాసంస్థలో ఘనంగా విద్యారాదులా న్యాయకత్వ ఎన్నిక





**తెలంగాణ వీణ,కాప్రా:** నారాయణ పాఠశాలలో శనివారం విద్యార్థి నాయకత్వ ఎన్నికలను ఏ జీ యం పురుషోత్తమ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది,విద్యార్థుల కు పాఠశాల స్థాయిలోనే నాయకత్వ లక్షణాలను అలవార్చాలానే ప్రధాన ఉదేశ్యంతోనే ఇలాంటి కార్యక్రమన్ని ప్రతి సంవత్సరం నిర్వాహించడం జరుగుతుంది,పాఠశాల విధులలో భాగంగా విద్యార్థుల పాత్రను తెలియచేయడానికి ఈ ఎన్నికలు నిర్వహించడం జరిగిందాన్నారు,పోటీలో పలుపంచుకున్న విద్యార్థులూ తోటి విద్యార్థులకు ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలియచేస్తు ఓటు అభ్యర్థించారు తరగతులా వారీగా సినియర్, జూనియర్ హెడ్ అబ్బాయి, అమ్మాయి డిప్యూటీ అబ్బాయి, అమ్మాయి అభ్యర్థులు గా పోటీ నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ ఓటు వినీయోగించుకున్నారు. నారాయణ ఈ సి ఐ ల్ ప్రధాన ఉపాధ్యాయు రాలు శ్రీమతి మంజు భార్గవి మాట్లాడుతూ విద్యారదులోని న్యాయకత్వ లక్షణాలుగాలవారిని గుర్తించాలన్నారు, విద్యార్థులకు చదువులతోపాటు ఇతర సామజిక అంశాలపైఅవగాహన కల్పించడానికి ఇలాంటి కరిక్రమాలు తోడుపడతాయాని తెలిపారు ఈ కారిక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ లు తదితరులు పలుపంకకున్నారు

# మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల జూనియర్ కాలేజ్ను తనిఖీ చేసిన కలెక్టర్

**తెలంగాణ వీణ,వరంగల్ ప్రతినిధి, జులై 13 :** వరంగల్ మండలం లోని జక్కలుద్ది తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కాలేజ్ ను శనివారం వరంగల్ కలెక్టర్ సత్య శారదా దేవి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, కంప్యూటర్ గదిని, వంట శాలలను పరిశీలించారు. తరగతి గదిలోకి వెళ్లి సబ్జెక్ట్ ల వారిగా విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు చెప్పిన సమాధానంపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి కలిగించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించాలని కోరారు.భోదిస్తున్న విద్య, అందుతున్న సేవల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు కలెక్టర్ అడిగారు.కళాశాల ఆవరణలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ద వహించాలని, భోజనం, విద్య, పాఠశాల నిర్వహణ సక్రమంగా జరగాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.విద్యార్థులకు రోజువారీగా అందిస్తున్న మెనూ గురించి ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. జక్కలొద్ది నుండి పాఠశాలకు రహదారి బాగులేనందున రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకొంటామని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ వెంట ప్రిన్సిపాల్ భిక్షపతి, తదితరులు ఉన్నారు.





# మల్కాజ్గిరి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పి.పరమేష్‌ని నియమించాలని ప్రజల డిమాండ్

**- ఆరు సంవత్సరాల నుంచి సీనియర్ అసిస్టెంట్ నియామకం జరగని కార్యాలయం**

**తెలంగాణ వీణ ,మల్కాజ్గిరి:** భూమి, అపార్టుమెంట్ల రిజిస్ట్రేషన్ల కొరకు నిత్యం రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వస్తున్న బిల్డర్లు, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా గత తెలంగాణ ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కొరకు శాశ్వత రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని నిర్మించాలని ఆదేశాల మేరకు ఏడు సంవత్సరాల క్రితం మల్కాజ్గిరి నియోజకవర్గంలోని వాజ్పేయి నగర్ నెరేడ్మెట్లో శాశ్వత రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని నిర్మించి అప్పటి ఉపముఖ్యమంత్రి, రెవెన్యూ , ఇన్స్పెక్టర్ జనరల్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ మంత్రివర్యులైన మొహమ్మద్ అలీ చేతుల మీదుగా ప్రారంభమైన మల్కాజ్గిరి రిజిస్ట్రేషన్ కార్యాలయం. అప్పటి సబ్ రిజిస్టార్ మోహన్ రిజిస్ట్రేషన్ల రూపేనా ప్రభుత్వానికి రెవెన్యూ వచ్చే విధంగా కృషి చేయటడం, మల్కాజ్గిరి రిజిస్ట్రేషన్ కార్యాలయానికి అవార్డు రావటం జేరిగినదని సిబ్బంది తెలిపారు. గత ఆరు సంవత్సరాల క్రితం సీనియర్ అసిస్టెంట్ బాధ్యతలు నిర్వర్తించిన రజియుద్దిన్ రిటైర్మెంట్ తదనంతరము నేటి వరకు మల్కాజ్గిరి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ లేకపోవటం బాధాకరమని, ప్రభుత్వం, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారి, జిల్లా రిజిస్ట్రేషన్, మేడ్చల్ అధికారి చొరవ తీసుకొని మల్కాజ్గిరి



రిజిస్ట్రేషన్ కార్యాలయంలో శాశ్వతంగా సీనియర్ అసిస్టెంట్గా పి.పరమేష్ ని నియమించాలని ప్రజలు కోరుచున్నారు. గత రెండు సంవత్సరాల నుంచి పి.పరమేష్ కి మల్కాజ్గిరి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ గా అనుభవం ఉన్నదని అదేవిధంగా తన యొక్క నిస్వార్ధ సేవలను ప్రజలకు ఇవ్వటమే కాకుండా నేటివరకు ఒక్క రిమార్క్ లేకుండా పనిచేస్తు ఉన్నారని ప్రజలు, కార్యాలయ సిబ్బంది పేర్కొన్నారు.. మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఇన్చార్జి సబ్ రిజిస్టార్గా కొనసాగిన ప్రతిరోజు ఉదయం 9:30 రిజిస్ట్రేషన్లను ప్రారంభించి సాయంకాలం నాలుగు గంటలలోపు రిజిస్ట్రేషన్ల ప్రక్రియని ముగిస్తు, రిజిస్ట్రేషన్ ల దస్తావేజుల స్కానింగ్ ని కూడా పూర్తి చేయటం సంతోషకరంగా ఉందని ప్రజలు, బిల్డర్లు తెలియజేశారు. ఇటువంటి వ్యక్తి మల్కాజ్గిరి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో శాశ్వత సీనియర్ అసిస్టెంట్ గా నియమితులైతే ప్రజలకు మరింత సేవలందిస్తారని, ఈటువంటి అధికారి మాకు కావాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుకోవడం కోసమేరుపు. కావున ఇకనైనా జిల్లా అధికారి మేడ్చల్తో పాటు ప్రభుత్వ అధికారులు వెంటనే పి.పరమేష్ ని శాశ్వత సీనియర్ అసిస్టెంట్గా మల్కాజ్గిరి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నియమించాలని ప్రజలు కోరుచున్నారు. గత 23 సంవత్సరాల అనుభవం ఉన్న పరమేష్ లాంటి వ్యక్తులే ఇక్కడ సీనియర్ అసిస్టెంట్ గా నియమితులైతే మల్కాజ్గిరి కార్యాలయాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకు వెళ్ళగలరని అధికారులు గమనించాలని అప్పుడే ప్రభుత్వానికి, ప్రజలకు నిస్వార్థ సేవలు అందుతాయని ప్రజలు తెలియజేశారు. నూతన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇకనైనా మంచి అధికారి అయిన పి.పరమేష్ ని సీనియర్ అసిస్టెంట్ గా మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో నియమించాలని తద్వారా ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని స్థానికులు, బిల్డర్లు, ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

---

# ప్రైవేట్ కోచింగ్ సెంటర్లను కట్టడి చేయాలి: ఏఐవైఎఫ్

**తెలంగాణవీణ, కాప్రా:** పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ కోచింగ్ సెంటర్లను కట్టడి చేయాలని, నిరుద్యోగులు ప్రభుత్వ స్టడీ సర్కిల్స్ ను వినియోగించుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ కోరారు. ఏ ఐ వైఎఫ్ ఉప్పల్ మండల సమావేశం శనివారం ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ లు సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల ఆగడాలు అధికమయ్యాయన్నారు. ఒక్కో సెంటర్లలో లెక్కకు మించి ఒకే గదిలో నిరుద్యోగులకు కోచింగ్ ఇస్తున్నారనీ, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే నిరుద్యోగ అభ్యర్థుల నుండి అధిక ఫీజులను వసూళ్లు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్నో ఏళ్ళుగా ఉద్యోగ నోటిఫికేషన్ ల కోసం వేచి చూసి పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగులు చేదు అనుభవాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వేల రూపాయలు కోచింగ్ ల పేరిట వసూళ్లు చేస్తున్నా నిరుద్యోగులకు మెరుగైన సేవలు అందించడంలో విఫలం అవుతున్నారని ధ్వజమెత్తారు.ప్రభుత్వ పరంగా ఉన్న స్టడీ సర్కిల్స్ ను నిరుద్యోగులు వినియోగించుకోవాలని సూచించారు.ఈ స్టడీ సర్కిల్స్ లో ఉచితంగా మెటీరియల్స్




పంపిణీ చేస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, నోటిఫికేషన్ ల ద్వారా ఉద్యోగాలను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ నేతలు గిరిబాబు, చంద్రశేఖర్, రవి కుమార్, స్వప్న, సంధ్య రాణి, కిరణ్, ప్రణవ్, సూర్య, భరత్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరుతున్నారు

**- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**
**- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి**






**తెలంగాణవీణ, కూకట్ పల్లి:** కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన వారందరికీ అవకాశాలు కల్పిస్తామని, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. కూకట్పల్లి ఇన్చార్జి బండి రమేష్ సూచనలతో,శనివారం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా, నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల గురించి ఆయనకు వివరించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులతో వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి, ఇతర పార్టీలకు చెందిన, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, దీని మూలంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఏమి ఇబ్బంది కలగదని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన వారికి విడతలవారిగా పదవులు వస్తాయని, ఇతర పార్టీ నేతలు చేరినంత మాత్రాన ఎప్పటి నుండో ఉన్న కాంగ్రెస్ నేతలకు పదవులు రావని అపోహ ఉండకూడదని ఈ సందర్భంగా తేల్చి చెప్పారు. కూకట్ పల్లి నియోజకవర్గం లో నెలకొన్న సమస్యల గురించి, సంబంధిత అధికారులకు సమాచారం అందించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరు చేరిన కొత్త పాత కలయికతోనే కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందని ఆ దిశలోనే క్రింది స్థాయి నాయకులు కార్యకర్తలు ఆలోచించాలని, మరోరకంగా అపోహతో ఉండకూడదని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తలపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను చూసి, ఇతర పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజలకు ప్రభుత్వానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వారధిగా ఉండి రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులను, శ్రేణులను, కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, తూము వేణు , సంజీవరావు, మేకల మైకల్, లక్ష్మణ్ వైస్ చైర్మన్ మాజీ, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ,సునీల్ యాదవ్, రాఘవేంద్రరావు ,పుష్ప రెడ్డి, విట్టల్ రెడ్డి ,తూము సంతోష్ కుమార్, దిండి అరవింద్ రెడ్డి, శ్రీకాంత్ పటేల్, పులి శివ గౌడ్, ఫణీంద్ర కుమార్, డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, సతీష్ గౌడ్, మొయినుద్దీన్, రమేష్ ముదిరాజ్, మధు గౌడ్, మేకల రమేష్ కుమార్, రాజేంద్ర కుమార్, చున్ను భాష , మస్తాన్ రెడ్డి,సోషల్ మీడియా శేఖర్, సచిన్ పటేల్, నాగమల్లేశ్వరరావు, శివ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## జేఏసి చైర్మెన్‌ను కలిసిన జబ్బరి నాగనాథ్



**తెలంగాణా వీణ, హైదరబాద్:** జే ఏ సి చైర్మెన్ కోదండ రాం ను నిజామాబాద్ జిల్ల రుద్రూరు మండల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు జబ్బేరి జగన్నాథ్ శనివారం ఉదయం ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు.గత పది సంవత్సరాల నుండి పార్టీలో పని చేసి.తెలంగాణా కోసం ఉద్యమంలో పాల్గొని జైలు శిక్ష భావించానని,తనకు 250 గజాల భూమి ఇస్తామని హామీ ఇచ్చారు.కానీ ఇంతవరకు ఇవ్వలేదని,కోదండరాం దృష్టికి తెచ్చారు.అనంతరం పద్మశాలి సంఘం రాష్ట్ర కన్వీనర్ భూర మల్లేష్ ను కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు.ఎన్నికలు పూర్తయిన తర్వాత సమస్య పరిష్కరమవుతుందని మల్లేష్ హామీ ఇచ్చారు.

## చీర్యాల లక్ష్మీ నృసింహా స్వామి అలయంలో అన్నదానం



**తెలంగాణవీణ, కీసర:** కీసర మండలం చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో లక్ష్మీ నృసింహ స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దర్శనానికి వచ్చే భక్తులకు ప్రతి శనివారం అన్నదానం చేస్తున్నట్లు ఆలయ ఫౌండర్, చైర్మెన్ మల్లారపు లక్ష్మీ నారాయణ తెలిపారు.ట్రస్ట్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ సమస్యలపై సీఎంను కలిసిన ఓయూ అధ్యాపకులు..

**తెలంగాణ వీణ, ఓయూ:** యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆల్ యూనివర్శిటీ టీచర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని కోరారు.ఈ మేరకు శనివారం ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, తెలంగాణ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంలను కలిసి వినతి పత్రాలు అందజేశారు. యూజీసీ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉద్యోగ పదవి విరమణ వయోపరిమితి వయస్సును 65 సంవత్సరాలకు పెంచాలని, అన్ని విశ్వవిద్యాలయాలకు పెండింగ్ బకాయిల చెల్లించాలని, అన్ని యూనివర్సిటీలలో ఫ్యాకల్టీ రిక్రూట్‌మెంట్ చేపట్టాలని, యూనివర్సిటీ ఉద్యోగులందరికీ హెల్త్ కార్డు ప్రయోజనాలను అందజేయాలని వినతి పత్రంలో కోరారు. అంతే కాకుండా, వివిధ విశ్వవిద్యాలయాల సమస్యలు, పెండింగులో ఉన్న కెరీర్అడ్వాన్స్మెంట్ స్కీము ద్వారా అధ్యాపకులకు పదోన్నతులు కల్పించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని అసోసియేషన్ నాయకులు తెలిపారు.కార్యక్రమంలో టౌటా అధ్యక్షులు ప్రొఫెసర్ జి. మల్లేశం, ప్రొఫెసర్ సిహెచ్. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి, డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు (వర్కింగ్), ప్రొఫెసర్ సరస్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## గజ్వేల్‌లో నవోదయ మోడల్ పరీక్ష



**తెలంగాణ వీణ,(సిద్దిపేట జిల్లా) జూలై 13 :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ విద్యార్థి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కు శ్రీ చైతన్య కోచింగ్ సెంటర్ అని సంస్థ డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి అన్నారు గజ్వేల్ శ్రీ చైతన్య కోచింగ్ సెంటర్ డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ లోని విశ్వతేజ జూనియర్ కళాశాలలో 4,వ తరగతి,5వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు జులై 14 ఆదివారం ఉదయం 10 గంటలకు నవోదయ మోడల్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని, అనుభవజ్ఞులైన అధ్యాపకులతో విద్యార్థిని విద్యార్థులకు కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని గజ్వేల్ మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు అలాగే మరిన్ని వివరాల కోసం 8885250645 ఫోన్ నంబర్ లో సంప్రదించాలని కోరారు.

## బీజేపీ జిల్లా ఆర్మీ సెల్ అధ్యక్షులుగా నీల చంద్రం



**తెలంగాణ వీణ,(సిద్దిపేట జిల్లా) జూలై 13 :** సిద్దిపేట జిల్లా బీజేపీ ఆర్మీ సెల్ అధ్యక్షులుగా రాయపోల్ మండలం అనాజిపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం ను నియమించారు..సిద్దిపేట లో జిల్లా పార్టీ కార్యాలయంలో నీల చంద్రం కు జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి నియామక పత్రం అందించారు. ఆర్మీ జవాన్ గా 18 ఏళ్ళు దేశం కోసం పనిచేసిన నీల చంద్రం ఇటీవల పదవీ విరమణ చేశారు..అనంతరం ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారు..సైనికునిగా పనిచేస్తూనే గజ్వెల్ లో ఆజాద్ డిఫెన్స్ అకాడమీ ఏర్పాటు చేసి ఎంతో మంది యువకులకు శిక్షణ అందించి ఆర్మీ లో అవకాశం కల్పించారు..తనపై నమ్మకం తో జిల్లా ఆర్మీ సెల్ అధ్యక్షుడు గా అవకాశం కల్పించడంపై ఎంపీ ఎం రఘునందన్ రావు కి, జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి కి, జిల్లా కార్యదర్శి విభూషన్ రెడ్డికి, రాయపోల్ మండల పార్టీ అధ్యక్షుడు రాజా గౌడ్ కి, బీజేపీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, ఆర్మీ కుటుంబాలకు అండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు.

## శాంతియుత నిరసనపై లాఠీచార్జ్ తగదు

**- విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం చర్చలు జరపాలి - జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు**



**తెలంగాణ వీణ,(సిద్దిపేట జిల్లా) జూలై 13 :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ భార్గవాపురం నియోజకవర్గం అంబేద్కర్ చౌరస్తా డీ ఎస్సీ పరీక్ష నిర్వహిణకు మరికొంత సమయం ఇవ్వాలని కోరుతూ... ఉస్మానియా యూనివర్సిటీలో గత 11రోజుల నుండి శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నా నిరుద్యోగులపై, డీ ఎస్సి అభ్యర్థుల పై రాష్ట్ర ప్రభుత్వం లాఠీ ఛార్జ్... ఆపై అరెస్ట్ చేయడం తగదు అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, డీ ఎస్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు అన్నారు. విద్యార్థులపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోని వెంటనే విద్యారంగ సమస్యల పరిష్కారానికి చర్చలు జరిపి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు







**తెలంగాణ వీణ, యాదగిరిగుట్ట:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య డిసిసి అధ్యక్షుడు అండేం సంజీవ రెడ్డి సమక్షంలో భారీగా చేరికలు జరిగాయి.రాజపేటమండలంలోని జాల,చల్లురు, పారుపల్లి, కుర్రారాం,దూదివెంకటపురం,సోమారం,వివిధ గ్రామాల నుండి సుమారు ఐదు వందల మంది కాంగ్రెస్ లోకి చేరారు.బీర్ల ఐలయ్య వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.రాజపేట మండల కేంద్రనికి చెందిన రేగు సిద్ధులు, చల్లురు గ్రామానికి చెందిన గాళ్ రెడ్డి,పారుపల్లి నుండి జ్యోతి ప్రవీణ్,జాలా గ్రామం నుండి గొల్లపల్లి రాం రెడ్డి,



కుర్రారాం నుండి పాండవుల భాను ప్రకాష్,దూది వెంకటాపురం గ్రామం నుండి నక్కిర్తి కనకరాజూ, సోమారం గ్రామం నుండీ జంపయ్య వీరి ఆధ్వర్యంలో సుమారు 500మంది కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.

# గ్రామీణ మూలం సంతను ప్రారంభించిన టిజేఎస్ అధ్యక్షులు ప్రొ. కోదండరాం

**తెలంగాణ వీణ, తార్నాక:** గ్రామ భారతి 28 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా గ్రామ భారతి, ఎస్ఆర్ మెమోరియల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం తార్నాక విజయపురి కాలనీలోని మర్రి కృష్ణా రెడ్డి హాల్లో వివిద వస్తువులతో మూలం సంత పేరుతో ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ జనసమితి పార్టీ అధ్యక్షులు ప్రొ. కొదండరాం హాజరై మూలం సంతను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల వారు విక్రయించుకునేందుకు, దళారులను దూరంగా చేసేందుకు ఇలాంటి సంత ఎంతో ఉపయోగ పడుతుందని నిర్వాహకులను అభినందించారు. ఈ సంతలో గో ఆధారి ప్రకృతి వ్యవసాయ



ఉత్పత్తులు, చేనేత వస్త్రాలు, దేశీ చిత్తనాలు, మిల్లెట్ ఉత్పత్తులు, ఆరోగ్యానికి మేలు చేసే ఉత్పత్తులను ఉంచారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సేవా రజ్మాతా ఫౌండేషన్ ప్రతినిధులు, గ్రామ భారతి



గౌరవ అధ్యక్షులు పాలాది మోహనయ్య, కార్యదర్శి మోహన్, సభ్యులు రాజమౌళి, మదన్ గుప్త, మల్లేషం, బొమ్మకంటి మల్లేషం, దోనూరి రాము, ఏవి. రావు, సుబ్ర హ్మణ్యం రాజు, రంగారావు, నరేందర్, సునంద, రజితతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి గాండ్ల మహిళా సమావేశం

**- సమావేశానికి హాజరైన వివిధ జిల్లాల మహిళా ప్రతినిధులు**

**తెలంగాణ వీణ, తార్నాక:** కొంపల్లి లో అంతరిక్ష విహార్‌లో రాష్ట్రస్థాయి గాండ్ల మహిళ సమావేశం డాక్టర్ సుంకరనేని నాగవాణి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర లోని వివిధ జిల్లాల నలుమూలల నుండి గాండ్ల మహిళ ప్రతినిధులు వారి వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు. గాండ్ల మహిళల వెల్ఫేర్ కోసం మహిళల సాధికారతకై ఆత్మగౌరవం పెంపొందించుకొని గాండ్ల కార్పొరేషన్ సాధించుకునే దిశలో ముందుకు సాగాలని అందుకు జిల్లాల వారీగా సంఘాన్ని విస్తృత0 కోసం సంస్థ గత నిర్మాణం చేసుకొనుటకు గాండ్ల మహిళ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేసుకున్నారు.గాండ్ల మహిళ సంక్షేమ సంఘము రాష్ట్ర కమిటీ అధ్యక్షురాలుగా డాక్టర్



సుంకరనేని నాగవాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా రేణుక సంగారెడ్డి, గౌరవ సలహా దారులుగా బి. హిమబిందు హైదరాబాదు,గౌరవ అధ్యక్ష రాలుగా పూసపల్లి సరస్వతి, ప్రధాన కార్యదర్శిగా గాండ్ల అనురాధ, కార్యనిర్వక ప్రధాన కార్యదర్శిగా కన్యాకుమారి హైదరాబాద్, కోశాధికారి గా నిఖిత,ఉపాధ్యక్షులుగా పబ్బ పద్మ, సి.ఆనురాధ,మంజుల, అరుంధతి,నిర్మల,సంయుక్త కార్యదర్శిగా మాధురి,ఉమారని,సంగీత, చందుల రజిత,సహాయ కార్యదర్శిగా సుజాత,అమూల్య,సుజాత వీరేశం,జమున, శంతిప్రియా,కార్య నిర్వాహక కార్యదర్శిగా,అవంతి, విజయలక్ష్మి,శోభ,గుణవతి, ఈశ్వ రమ్మ, ప్రచార కార్యదర్శిగా సునీత,గాయిత్రి,,రాధిక గార్లను ఎన్ను కున్నారు.అధ్యక్షులు డా.నాగమణి మాట్లాడుతూ గాండ్ల కులవృ త్తిని పెంపొందించుకునే దిశగా కృషి చేయాలన్నారు. ప్రధాన కార్యదర్శి గాండ్ల అనురాధ మాట్లాడుతూ గుర్తింపు లేని మన గాండ్ల కులాన్ని వెనుకబడిన వారిని ఆదుకొని గాండ్ల మహి ళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఇట్టి సమావే శములో ముఖ్య అతిథులుగా గాండ్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్య క్షులు జూపల్లి నరేష్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,మెదక్ జిల్లా అధ్యక్షులు చెన్నాకర్,యాదగిరి ,రవీందర్,కృష్ణ మూర్తి ,శివ శంకర్ ,ఉమా మహేశ్వర్,ఇండల్వాయి కిషన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

# చిల్కానగర్ లో క్లాసిక్ మటన్ అండ్ చికెన్ షాప్‌ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి కార్పొరేటర్ బన్నాల

**తెలంగాణ వీణ, ఉప్పల్:** చిలుక నగర్ డివిజన్ లోని ప్రధాన రహదారిలో పోచమ్మ ఆలయం పక్కన క్లాసిక్ మటన్ అండ్ చికెన్ షాపును ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహమ్మద్ షర్ఫుద్దీన్ అండ్ సన్స్ ఎండ్ గౌస్, జాంగిర్,అబ్బాస్ కలిసి మటన్ అండ్ చికెన్ షాప్ ను ఏర్పాటు చేయడం ఎంతో సంతోషమని ,యువత ప్రభుత్వ ఉద్యోగాల పై ఆధారపడకుండా స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకున్న జాంగిర్ అండ్ సన్స్‌ని ఎమ్మెల్యే అభినందిస్తూ ప్రజలకు నాణ్యమైన , అందుబాటులో ఉండే ధరలకు మటన్ అండ్ చికెన్ని అందించాలని కోరుతూ వారికి మరొకసారి నూతన షాపు శుభాకాంక్షలు తెలుపుతూ ఇటువంటి షాపులు మరెన్నో ఏర్పాటు చేసి అంచలంచెలుగా ఎదగాలని వారికి అభినందనలు తెలిపారు.




కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బజారు జగన్నాథ్ గౌడ్, షాపు యజమాని మీనాంపల్లి మురళి గౌడ్ మరియు సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గో కోకొండ జగన్, సీనియర్ నాయకులు పెట్టాల నరేష్ మాస శేఖర్, చేర్యాల శ్రీనివాస్, అలిబిలి మహేందర్, ఫోటో బాలు, సదానంద్ చారి, బాల్రెడ్డి, యాదగిరి పోచయ్య,, ఎండి షఫీ, బాలేందర్ ,నర్సింగ్ నేత, కుమార్, రమేష్, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.






# అభిషేక్ ఆల్‌టైమ్ రికార్డు.. చరిత్రలో తొలిసారి!


జింబాబ్వేతో జరుగుతున్న అయిదు టీ20ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండగానే భారత్ కైవసం చేసుకుంది. హరారే వేదికగా శనివారం జరిగిన నాలుగో టీ20లో టీమిండియా పది వికెట్లతో ఘన విజయం సాధించింది.యశస్వీ జైస్వాల్ (93 నాటౌట్‌బీ 53 బంతుల్లో, 12 ఫోర్లు, 1 సిక్సర్), శుభ్‌మన్ గిల్ (58 నాటౌట్‌బీ 39 బంతుల్లో, 6 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధశతకాలతో విధ్వంసం సృష్టించడంతో.. 153 పరుగుల లక్ష్యాన్ని 15.2 ఓవర్లలోనే వికెట్ నష్టపోకుండా ఛేదించింది.జైస్వాల్ ఆది నుంచి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. శుభ్‌మన్ గిల్ కూడా సహకరించడంతో భారత్ 3.5 ఓవర్లలోనే భారత్ 50 పరుగుల మార్క్‌ను అందుకుంది. ఆ తర్వాత మధ్యలో కాస్త నెమ్మదించినా కాసేపటికే జోరు అందుకున్నారు. 9.4 ఓవర్లలోపే 100 పరుగులు సాధించిన యువ ఓపెనర్లు పోటాపోటీగా ఆడుతూ మ్యాచ్‌ను తొందరగా ముగించారు.అంతకుముందు టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 152 పరుగులు చేసింది. కెప్టెన్ సికిందర్ రజా (46బీ 28 బంతుల్లో, 2 ఫోర్లు, 3 సిక్సర్లు) టాప్ స్కోరర్. ఓపెనర్లు మరుమని (32బీ 31 బంతుల్లో, 3 ఫోర్లు), వెస్లీ మధెవెరె (25బీ 24 బంతుల్లో, 4 ఫోర్లు) ఫర్వాలేదనిపించారు. టీమిండియా బౌలర్లలో ఖలీల్ అహ్మద్ రెండు, అభిషేక్ శర్మ, శివమ్ దూబె, సుందర్, తుషార్ తలో వికెట్ తీశారు.అయితే ఓపెనర్ మరుమనిని పెవిలియన్‌కు చేర్చి అంతర్జాతీయ క్రికెట్‌లో తొలి వికెట్ సాధించిన అభిషేక్ శర్మ అరుదైన రికార్డు సాధించాడు. ఓ టీ20 సిరీస్‌లో సెంచరీతో పాటు వికెట్ సాధించిన తొలి భారత ప్లేయర్‌గా చరిత్రకెక్కాడు. రెండో టీ20లో అభిషేక్ శతకం సాధించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్ చేసే అవకాశం రాకపోయినా బంతితో ఆకట్టుకున్నాడు. మూడు ఓవర్లు వేసి 20 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ పడగొట్టాడు. కాగా, ఓ సిరీస్‌లో సెంచరీ ం వికెట్ ఘనతను భారత్ తరఫున టెస్టు ఫార్మాట్‌లో లాల్ అమర్‌నాథ్ (1933), వన్డేల్లో కపిల్ దేవ్ (1983) తొలిసారి సాధించారు.

# అన్షుమన్ గైక్వాడ్ పరిస్థితి దయనీయం.. బీసీసీఐ ఆదుకోవాలన్న హర్యానా హరికేన్..!



భారత్ క్రికెట్ లెజండరీ ఆల్ రౌండర్ – హర్యానా హరికేన్ కపిల్ దేవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. టీం ఇండియా క్రికెటర్ అన్షుమన్ గైక్వాడ్ బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతుండటం చాలా విచారకరం, నిరుత్సాహకరంగా ఉందని పేర్కొన్నారు.అన్షుమన్ గైక్వాడ్‌ను ఆదుకునేందుకు బీసీసీఐ ఆర్థిక సాయం చేయాలని కోరారు. ప్రస్తుతం బరోడాలో చికిత్స పొందుతున్నాడు. బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్న గైక్వాడ్‌ను ఆదుకునేందుకు కపిల్ దేవ్ తోపాటు సునీల్ గవాస్కర్, రవిశాస్త్రి, దిలీప్ వెంగ్ సర్కార్, మొహిందర్ అమర్ నాథ్, సందీప్ పాటిల్, మదన్ లాల్, కీర్తి ఆజాద్ వంటి మాజీ క్రికెటర్లంతా నడుం బిగించారు. తమ బంధు మిత్రులను, కార్పొరేట్ సంస్థలను సంప్రదిస్తున్నారు.ఈ సందర్భంగా కపిల్ దేవ్ స్పందిస్తూ.. 'అన్షుమన్ గైక్వాడ్ ప్రస్తుత పరిస్థితి చాలా విచారకరంగా, నిరుత్సాహకరంగా ఉంది. ఆయన పట్ల కేర్ తీసుకునేందుకు బీసీసీఐ ముందుకు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నా. అన్షుమన్ తో కలిసి నేనూ ఆడాను. ప్రస్తుతం ఆయన పరిస్థితి చూస్తే మనస్సు చలించి పోతోంది' అని అన్నారు. 1975–87 మధ్య అన్షుమన్ గైక్వాడ్.. భారత్ మధ్య 40 టెస్ట్ మ్యాచ్ లు, 15 అంతర్జాతీయ వన్డే మ్యాచ్ లు ఆడాడు. భారత్ టీం కోచ్ గానూ పని చేశారు.'మేం ఎవరినీ బలవంతం చేయడం లేదు. అన్షుమన్ కు సాయం చేయాలని భావించే వారు తమ హృదయ స్పందనకు అనుగుణంగా ముందుకు రావాలి. ఇంతకుముందు కూడా ఆయన ఫాస్ట్ బౌలర్ల కు మద్దతుగా నిలిచాడు. ఇప్పుడు ఆయనకు మద్దతుగా నిలవాల్సిన తరుణం. క్రికెట్ ఫ్యాన్స్ కూడా ఆయనకు మద్దతు పలకాలి. ఆయన రికవరీ సాధించాలని ప్రార్థించాలి' అని కపిల్ దేవ్ చెప్పాడు. 1983లో కపిల్ దేవ్ సారధ్యంలో టీం ఇండియా తొలిసారి వరల్డ్ కప్ టైటిల్ గెలుచుకున్నది. 'ఆ తర్వాతే బీసీసీఐకి మనీ వస్తోందని భావిస్తున్నారు. కనుక మాజీ క్రికెటర్ల పట్ల వారు కేర్ తీసుకోవాలి. దురదృష్టవశాత్తు ప్రస్తుతం మనకు అటువంటి వ్యవస్థ లేదు. ప్రస్తుత తరం ఆటగాళ్లు బాగా మనీ సంపాదిస్తున్నారు. సపోర్ట్ స్టాఫ్‌కు కూడా బాగానే చెల్లించడం మంచి పరిణామం. మా టైంలో బీసీసీఐ వద్ద మనీ లేదు. ఇప్పుడు పాత తరం క్రికెటర్లను ఆదుకునేందుకు వారు ముందుకు రావాలి' అని అన్నారు కపిల్ దేవ్.

# క్రికెట్ లో కంటే ఇతర అథ్లెట్లు శారీరకంగా చాలా కఠినంగా ఉంటారు : సైనా నెహ్వాల్




బ్యాడ్మింటన్ స్టార్ ప్లేయర్ సైనా నెహ్వాల్ మరోసారి వార్తల్లోకి ఎక్కారు. ఇటీవల జరిగిన టీ20 ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌లో ఇండియా విజయం సాధించిన 17 ఏళ్ల తర్వాత టీ20 చాంపియన్ గా నిలిచిన సంగతి తెలిసిందే.అయితే ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఈ విజయంతో ముంబైలో భారీ రోడ్ షో కూడా నిర్వహించారు. దీనిపై సైనా నెహ్వాల్ స్పందిస్తూ.. 'క్రికెట్‌కు ఎక్కువ శ్రద్ధ రావడం నాకు బాధగా ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇతర క్రీడలతో పోలిస్తే క్రికెట్‌పై అసమానమైన శ్రద్ధ చూపడం పట్ల ఆందోళనను వ్యక్తం చేసింది సైనా నెహ్వాల్.క్రికెట్ కంటే ఇతర విభాగాలలో అథ్లెట్లు "శారీరకంగా చాలా కఠినంగా" ఉంటారని, ఇలాంటి గుర్తింపు, మద్దతుకు తాము కూడా అర్హులమని తెలిపింది. క్రీడల్లో సైనా ఏమి చేస్తుందో, రెజ్లర్లు, బాక్సర్లు ఏమి చేస్తున్నారో, నీరజ్ చోప్రా ఏమి చేస్తున్నారో ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అని సూచించారు."నేను క్రికెట్ గురించి చెడుగా మాట్లాడినా అది అందరికీ నచ్చుతుంది. నేను దానిని ప్రేమిస్తున్నాను, కానీ మీరు ఇతర క్రీడలపై కూడా అలాంటి శ్రద్ధ పెట్టాలి, లేకపోతే, ఇండియా క్రీడా దేశంగా ఎలా మారుతుందని సైనా నెహ్వాల్ దేశ ప్రజలను ప్రశ్నించారు.

# అందుకే అవేశ్ ఖాన్‌ను తుదిజట్టులో తప్పించాం- గిల్

జింబాబ్వే పర్యటనలో భారత్ మరో మ్యాచ్‌కు సిద్ధమైంది. హరారే వేదికగా ఇవాళ నాలుగో టీ20 మ్యాచ్ ఆడనుంది. ఈ పోరులో గెలిచి సిరీస్ కైవసం చేసుకోవాలని పట్టుదలతో టీమిండియా బరిలోకి దిగుతోంది.తొలి మ్యాచ్‌లో ఓటమి అనంతరం శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని యువ జట్టు గొప్పగా పుంజుకుని 2–1తో ఆధిక్యంలో నిలిచిన సంగతి తెలిసిందే. అదే జోరులో ఆఖరి టీ20 మిగిలుండగానే సిరీస్ కైవసం చేసుకోవాలని భావిస్తోంది. మరోవైపు తొలి టీ20లో గెలిచి అనంతరం ఢీలా పడిన జింబాబ్వే సొంతగడ్డపై తిరిగి సత్తాచాటాలని చూస్తోంది. ఇవాళ మ్యాచ్ గెలిచి భారత్ ఆధిక్యాన్ని సమం చేయాలని ఉవ్విళ్లూరుతోంది. కాగా, టాస్ గెలిచిన శుభ్‌మన్ గిల్ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. ఈ మ్యాచ్‌తో తుషార్ దేశ్‌పాండే అరంగేట్రం చేయనున్నాడు. అవేశ్ ఖాన్ స్థానంలో తుషార్ జట్టులోకి వచ్చాడు.పిచ్ ఫాస్ట్ బౌలర్లకు అనుకూలిస్తుందని భావించి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నామని గిల్ అన్నాడు.వికెట్ తాజాగా కనిపిస్తోంది. డెత్ బౌలింగ్‌లో మేం మెరుగవ్వాలి. గత మ్యాచ్‌లో మేం నిరాశపరిచాం. తుషార్ దేశ్‌పాండే అరంగేట్రం చేయనున్నాడు. అవేవ్ ఖాన్ స్థానంలో తుషార్ వచ్చాడు" అని గిల్ పేర్కొన్నాడు.





# చరిత్ర సృష్టించిన సికిందర్ రజా

హరారే వేదికగా భారత్‌తో జరుగుతున్న నాలుగో టీ20లో జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 152 పరుగులు చేసింది. కెప్టెన్ సికిందర్ రజా టాప్ స్కోరర్. 28 బంతుల్లో 46 పరుగులు చేశాడు. రెండు ఫోర్లు, మూడు సిక్సర్లు బాదాడు. ఓపెనర్లు మరుమని (32బీ 31 బంతుల్లో, 3 ఫోర్లు), వెస్లీ మధెవెరె (25బీ 24 బంతుల్లో, 4 ఫోర్లు) ఆకట్టుకున్నారు. టీమిండియా బౌలర్లలో ఖలీల్ అహ్మద్ రెండు, అభిషేక్ శర్మ, శివమ్ దూబె, సుందర్, తుషార్ తలో వికెట్ తీశారు.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వేకు శుభారంభం దక్కింది. ఓపెనర్లు మరమని, వెస్లీ మొదటి వికెట్‌కు 63 పరుగుల బాగస్వామ్యం నెలకొల్పారు. అయితే వారిద్దరు నిలకడగా ఆడటంతో స్కోరుబోర్డు నెమ్మదిగా ముందుకు సాగింది. మరోవైపు భారత బౌలర్లు మరింత పుంజుకుని క్రమం తప్పకుండా వికెట్లు పడగొట్టారు. దీంతో జింబాబ్వే 15 ఓవర్లకు 98/4 స్కోరు సాధించింది.కానీ మరో ఎండ్‌లో ఉన్న సికిందర్ రజా పోరాటం కొనసాగించాడు. బౌండరీలతో హోరెత్తిస్తూ స్కోరుబోర్డును ముందుకు నడిపించాడు. 16వ ఓవర్ వేసిన సుందర్ బౌలింగ్‌లో సిక్సర్‌తో 13 పరుగులు రాబట్టుకున్నాడు. ఖలీల్ అహ్మద్ వేసిన ఆ తర్వాత ఓవర్‌లో ఓ ఫోర్, ఓ సిక్సర్‌తో 18 పరుగులు సాధించాడు. అయితే ఈ క్రమంలో సికిందర్ అరుదైన జాబితాలో చోటు సంపాదించాడు.అంతర్జాతీయ టీ20ల్లో 2000ం పరుగులతో పాటు 50ం వికెట్లు సాధించిన అయిదో ఆటగాడిగా చరిత్రకెక్కాడు. ఈ స్టార్ ఆల్‌రౌండర్ల జాబితాలో అగ్రస్థానంలో షకిబ్ అల్ హసన్ (బంగ్లాదేశ్) ఉన్నాడు. షకిబ్ 2551 పరుగులు, 149 వికెట్లు సాధించాడు. తర్వాతి స్థానాలో మహ్మద్ నబీ (అఫ్గానిస్థాన్‌బీ 2165 పరుగులు, 96 వికెట్లు), విరాందీప్ సింగ్ (మలేషియాబీ 2320 పరుగులు, 66 వికెట్లు), మహ్మద్ హాఫీజ్ (పాకిస్థాన్‌బీ 2514 పరుగులు, 61 వికెట్లు), సికిందర్ రజా (జింబాబ్వే, 2029 పరుగులు, 65 వికెట్లు) ఉన్నారు.

# వింబుల్డన్ ఫైనల్లో కొండతో కూన ఢీ!



137వ వింబుల్డన్ పురుషుల సింగిల్స్ ఫైనల్లో ఓ ఆసక్తికరమైన పోరుకు రంగం సిద్ధమయ్యింది.టెన్నిస్ శిఖరం జోకోవిచ్‌ను ఓ పసికూన ఢీకోనుంది.ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన టెన్నిస్ గ్రాండ్ స్లామ్ టోర్నీ వింబుల్డన్ టైటిల్ సమరానికి కౌంట్ డౌన్ ప్రారంభమయ్యింది.లండన్ లోని ఆల్ –ఇంగ్లండ్ క్లబ్ సెంటర్ కోర్టు వేదికగా జరిగే ఫైనల్లో ఏడుసార్లు విజేత, రెండో సీడ్ నొవాక్ జోకోవిచ్ తో స్పానిష్ కుర్రాడు కార్లోస్ అల్ కరాజ్ అమీతుమీ తేల్చుకోనున్నాడు. **25వ గ్రాండ్ స్లామ్ టైటిల్ కు జోకో గురి....** గత 137 సంవత్సరాలుగా నిత్యనూతనంగా ఉంటూ వస్తున్న వింబుల్డన్ గ్రాస్ కోర్ట్ టెన్నిస్ లో సరికొత్త రికార్డు నెలకొల్పాలని సెర్బియన్ సూపర్ స్టార్ నొవాక్ జోకోవిచ్ తహతహలాడుతున్నాడు.రోజర్ ఫెదరర్ రిటైర్మెంట్, రాఫెల్ నడాల్ గాయాలతో వెనుకబడిపోడంతో...ఇప్పుడు 37 సంవత్సరాల జోకోవిచ్ మాత్రమే ప్రపంచ పురుషుల టెన్నిస్ కు పెద్దదిక్కుగా నిలిచాడు.తన కెరియర్ లో ఇప్పటికే 24 గ్రాండ్ స్లామ్ టైటిల్స్ తో సహా 7 వింబుల్డన్ ట్రోఫీలు నెగ్గిన జోకోవిచ్ రికార్డుస్థాయిలో 37వ గ్రాండ్ స్లామ్ ఫైనల్స్ చేరాడు. అంతేకాదు..పదోసారి వింబుల్డన్ ఫైనల్స్ కు అర్హత సంపాదించాడు. **సెమీస్‌లో వరుస సెట్ల విజయం...**ఇటాలియన్ ఆటగాడు లోరెంజో ముసెట్టీతో జరిగిన తొలిసెమీఫైనల్లో జోకోవిచ్ వరుస సెట్ల విజయం నమోదు చేశాడు. ఏకపక్షంగా సాగిన ఈ పోరులో జోకోవిచ్ 6–4, 7–6, 6–4తో విజేతగా నిలిచాడు.25వ సీడ్ ముసెట్టీ తన కంటే 23 స్థానాల పైనున్న జోకోవిచ్ కు సరిజోడీ కాలేకపోయాడు. తొలిసెట్ ను 4–6తో చేజార్చుకొన్న ముసెట్టి..రెండోసెట్లో మాత్రం గట్టి పోటీ ఇచ్చాడు. చివరకు 6–7తో సెట్ ను చేజార్చుకొన్నాడు. ఆఖరి సెట్ ను జోకోవిచ్ 6–4తో నెగ్గడం ద్వారా ఫైనల్లో అడుగుపెట్టాడు.ఇప్పటి వరకూ వింబుల్డన్, యూఎస్ , ఫ్రెంచ్ ఓపెన్, అమెరికన్ ఓపెన్లలో 24 సింగిల్స్ టైటిల్స్ నెగ్గిన జోకో రికార్డుస్థాయిలో 25వ గ్రాండ్ స్లామ్ టైటిల్ కోసం ఎదురుచూస్తున్నాడు. వరుసగా ఆరో వింబుల్డన్ టైటిల్ తో డబుల్ హ్యాట్రిక్ సాధించాలన్న పట్టుదలతో ఉన్నాడు. **జోకోవిచ్‌కు అల్ కరాజ్ గండం...** రెండోసెమీఫైనల్లో స్పానిష్ పోట్లగిత్త, యంగ్ గన్, 3వ ర్యాంకర్ కార్లోస్ అల్ కరాజ్ నాలుగుసెట్ల విజయం సాధించాడు. 5వ సీడ్ డేనియల్ మెద్వదేవ్ ను 6–7, 6–3, 6–4, 6–4తో అధిగమించి తన కెరియర్ లో రెండోసారి వింబుల్డన్ ఫైనల్స్ కు అర్హత సాధించాడు. 2024 ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ నెగ్గిన జోరుతో ఉన్న 21 సంవత్సరాల అల్ కరాజ్..టైటిల్ పోరులో అపారఅనుభవం కలిగిన జోకోవిచ్ ను కంగు తినిపించగలనన్న ధీమాతో ఉన్నాడు.మరోవైపు..తన అనుభవానికి పట్టుదలను జోడించి వరుసగా 6వ వింబుల్డన్ టైటిల్ నెగ్గడం ద్వారా ఫెదరర్ పేరుతో ఉన్న ఎనిమిది టైటిల్స్ రికార్డును సమయం చేయాలని, ఇప్పటి వరకూ మరే ఆటగాడు సాధించని రీతిలో 25వ గ్రాండ్ స్లామ్ టైటిల్ నెగ్గాలని జోకోవిచ్ భావిస్తున్నాడు.ఆదివారం జరిగే టైటిల్ సమరంలో 2వ సీడ్ జోకోవిచ్ ను 3వ సీడ్ అల్ కరాజ్ ఢీ కోనున్నాడు. పురుషుల టెన్నిస్ శిఖరం జోకోవిచ్ తో..ఇప్పుడిప్పుడే పైకి వస్తున్న పసికూన అల్ కరాజ్ తలపడటం..ఎంత ఆసక్తిగా సాగుతుందో మరి.



తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
సినిమా
ఆదివారం 14 జూలై 2024

# గ్లామర్ డోస్ పెంచిన నయనతార..



బాలీవుడ్ వెళ్లిన తర్వాత ఎవరైనా అక్కడి కల్చర్‌కు అలవాటు పడాల్సిందే. అలా కాదు.. మేం ఇలాగే ఉంటాం.. మాలాగే ఉంటాం అంటే అక్కడ కుదరదు. నయనతార కూడా దీనికి మినహాయింపేమీ కాదు.జవాన్ తర్వాత ఈమెకు కూడా బాలీవుడ్ గాలి సోకింది. దాంతో ఎప్పుడూ లేనిది ఫోటోషూట్స్ కూడా చేస్తున్నారు నయన్. మరి ఈమెలో వచ్చిన మార్పుకు కారణమేంటి..? సాధారణంగా మూవీ ప్రమోషన్స్‌కు మాత్రమే కాదు.. ఫోటోషూట్స్‌కు కూడా దూరంగానే ఉంటారు నయనతార.బాలీవుడ్ వెళ్లిన తర్వాత ఎవరైనా అక్కడి కల్చర్‌కు అలవాటు పడాల్సిందే. అలా కాదు.. మేం ఇలాగే ఉంటాం.. మాలాగే ఉంటాం అంటే అక్కడ కుదరదు. నయనతార కూడా దీనికి మినహాయింపేమీ కాదు. జవాన్ తర్వాత ఈమెకు కూడా బాలీవుడ్ గాలి సోకింది.దాంతో ఎప్పుడూ లేనిది ఫోటోషూట్స్ కూడా చేస్తున్నారు నయన్. మరి ఈమెలో వచ్చిన మార్పుకు కారణమేంటి..? సాధారణంగా మూవీ ప్రమోషన్స్‌కు మాత్రమే కాదు.. ఫోటోషూట్స్‌కు కూడా దూరంగానే ఉంటారు నయనతార.ఎంత పెద్ద హీరోతో నటించినా కూడా ప్రమోషన్స్ వైపు చూడరు. ఎక్కడివరకో ఎందుకు.. జవాన్ ప్రమోషన్స్‌లోనూ నయన్ కనిపించలేదు. దాంతో బాలీవుడ్ వెళ్లినా.. నయన్ పద్ధతులు మార్చుకోలేదని అర్థమైంది.కానీ తనకు అలవాటు లేని ఫోటోషూట్స్‌పై ఫోకస్ చేసారిప్పుడు. తాజాగా నయనతార ఫోటోషూట్ వైరల్ అవుతుంది. చాలా రోజుల తర్వాత హీట్ పెంచేసారు నయన్. అసలు ఈ మధ్య ల్లో కూడా గ్లామర్ షోకు దూరంగా ఉన్నారు ఈ సీనియర్ హీరోయిన్.పూర్తిగా లేడీ ఓరియెంటెడ్ లకు పరిమితమైపోయారు. జవాన్‌లోనూ పెద్దగా గ్లామర్ షో చేయలేదు నయన్. కానీ జవాన్ తర్వాత నయన్ 2.0 కనిపించారు. మెల్లగా డోస్ పెంచేస్తున్నారు.ఉన్నట్లుండి నయనతార ఇలా రెచ్చిపోవడం వెనక రీజన్ బాలీవుడ్ అని అర్థమవుతుంది. జవాన్ తర్వాత అక్కడ్నుంచి ఆమెకు ఆఫర్స్ క్యూ కడుతున్నాయి. అంతేకాదు.. కు 15 కోట్లు ఆఫర్ చేస్తున్నారు నిర్మాతలు.ఇప్పటికే అక్కడి పెద్ద ప్రొడక్షన్ హౌజ్‌ల నుంచి పిలుపొచ్చింది నయనతారకు. బాలీవుడ్‌లో సెటిల్ అవ్వాలంటే ఈ మాత్రం హీట్ పెంచక తప్పదని ఫిక్సైపోయారు ఈ భామ.



# రూ.1000 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ రాబట్టిన 'కల్కి'.. చరిత్ర సృష్టించిన ప్రభాస్

ఇండియన్ బాక్సాఫీస్ వద్ద రెబెల్ స్టార్ ప్రభాస్ సరికొత్త చరిత్ర సృష్టించారు. తాజాగా ప్రభాస్ హీరోగా నటించిన సినిమా 'కల్కి' ప్రపంచ వ్యాప్తంగా రూ.1000 కోట్ల కాసుల వర్షం కురిపించింది.బాహుబలి సినిమా తర్వాత మరోసారి వెయ్యి కోట్ల సినిమా చేసిన ఇండియన్ స్టార్‌గా ప్రభాస్ రికార్డ్ సృష్టించారు. జూన్ 27న విడుదలైన కల్కి మూవీ కేవలం 14 రోజుల్లో బాక్సాఫీస్ వద్ద బద్దలు కొట్టింది. ప్రపంచ వ్యాప్తంగా రూ.1002 కోట్లు రాబట్టింది. దీంతో వెయ్యి కోట్లు సాధించిన 7వ సినిమాగా ప్రభాస్ కెరీర్‌లో రెండవ సినిమాగా కల్కి నిలిచింది. ఓవర్సీస్‌లో 17 మిలియన్ డాలర్స్ పైగా వసూళ్లు అందుకున్న కల్కి సినిమా బాలీవుడ్ లోనూ కాసుల వర్షం కురిపించింది. ఈ మూవీ ఏపీ, తెలంగాణలోనూ భారీ స్థాయిలో వసూళ్లు రాబట్టింది. అయితే ఈ కల్కి సినిమా సాధించిన సక్సెస్ ప్రభాస్‌పై రాబోయే సినిమాలపై మరింత హైప్ క్రియేట్ అవుతోంది. ప్రస్తుతం ప్రభాస్ మారుతి డైరెక్షన్‌లో రాజా సాబ్, ప్రశాంత్ నీల్ తో సలార్ 2, సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో స్పిరిట్, హను రాఘవపూడితో ఓ సినిమా చేస్తున్నారు.

# ఐశ్వర్యకు సారీ చెబుతా: ఇమ్రాన్ హష్మీ



**ముంబయి:** హీరో, విలన్, సహాయ నటుడు.. పాత్ర ఏదైనా సరే తనదైన నటనతో బాలీవుడ్‌లో పేరు సొంతం చేసుకున్నారు నటుడు ఇమ్రాన్ హష్మీ . తాజాగా ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన కెరీర్ పరంగా వచ్చిన విమర్శలపై స్పందించారు.ఐశ్వర్య రాయ్‌తో ఉన్న వివాదం గురించి మాట్లాడుతూ ఆమె అంటే తనకెంతో ఇష్టమన్నారు."2014లో ప్రసారమైన కాఫీ విత్ కరణ్ షోలో ఐశ్వర్యరాయ్‌ని ఉద్దేశించి నేను చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఐశ్వర్యను ప్లాస్టిక్ అని కామెంట్ చేశా. అవి కేవలం సరదాగా అన్న మాటలు మాత్రమే. కొంతమంది నా వ్యాఖ్యలను తప్పుబట్టి వివాదమయ్యేలా చేశారు. అందుకు ఎంతో బాధపడుతున్నా. ఆమె అంటే గౌరవం ఉంది. నటుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కొత్తలో ఐశ్వర్యను ఒక్కసారైనా చూడటం కోసం ఆమె కారవాన్ చుట్టూ తిరిగా. షోలో భాగంగా నేను చేసిన వ్యాఖ్యల వల్ల ఆమె బాధపడి ఉంటే క్షమాపణ చెప్పడానికి సిద్ధంగా ఉన్నా" అని ఇమ్రాన్ అన్నారు.అనంతరం అమీషా పటేల్ గురించి మాట్లాడుతూ.. "గోవిందా తర్వాత 'యే జిందగీ కా సఫర్'లో నటించే అవకాశం నాకు వచ్చింది. ఆ సమయంలో నేను యాక్టింగ్‌లో శిక్షణ తీసుకుంటున్నా. చిత్ర రచయిత మహేశ్‌భట్ ధైర్యం చెప్పగా యాక్ట్ చేయడానికి అంగీకరించా. ఆ పాత్రకు న్యాయం చేయలేనని నటి పటేల్ భావించారు. చిత్రబృందానికి అదే విషయం చెప్పి ప్రాజెక్ట్ నుంచి తప్పించారు. అప్పుడు ఆమెపై కోపం వచ్చింది. కానీ, ఇప్పుడు తలచుకుంటే ఆమె ఆలోచన సరైనదేననిపిస్తుంది" అని తెలిపారు.

# రంగంలోకి దిగిన మంచు విష్ణు..


## - యూట్యూబ్ ఛానళ్లపై మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ చర్యలు



యూట్యూబ్ ట్రోలర్స్‌పై మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఫోకస్ పెట్టింది. వాళ్లపై డార్క్ కామెడీ చేస్తున్న ట్రోలర్స్ అకౌంట్స్‌ని యూట్యూబ్ సహకారంతో మూవీ అసోసియేషన్ డిలీట్ చేయిస్తుంది.వాళ్లపై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోమంటూ మూవీ అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణు ఇప్పటికే వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇటీవల చిన్న పిల్లల పై యూట్యూబ్ లో అసభ్యకరంగా మాట్లాడుతూ వీడియోలు చేసిన ప్రవీణ్ హనుమంతు అనే వ్యక్తి పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తండ్రి కూతురు బంధం పై పిచ్చి పిచ్చి కామెంట్స్ చేస్తూ పైశాచిక ఆనందాన్ని పోతున్న ప్రవీణ్ హనుమంత్ పై సామాన్యుల దగ్గర నుంచి సినీ సెలబ్రిటీల వరకు అందరూ మండిపడుతున్నారు. ఈ విషయం పై మంచు విష్ణు మాట్లాడుతూ.. ఇలాంటి దారు ణాలు సోషల్ మీడియాలో ఎక్కువవాడుతున్నాయి. ఇలాంటివాటిని కట్టడి చేయాలి అని అన్నారు. అలాగే వాళ్ళ పై కూడా కొంతమంది పిచ్చి పిచ్చి కామెంట్స్ చేస్తున్నారు. అలాంటి వారికి 48 గంటలు టైం ఇస్తున్న అని విష్ణు వార్నింగ్ ఇచ్చారు.ఈ క్రమంలో ఐదు యూట్యూబ్? ఛానళ్లపై మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ చర్యలు తీసుకుంది. నటీనటులపై అసభ్యంగా దుష్ప్ర చారం చేస్తున్న ఐదు యూట్యూబ్ ఛానళ్లను మూవీ అసోసియేషన్ టెర్మినేట్ చేసింది. ఇది ప్రారంభం మాత్రమే అంటూ.. యూట్యూబర్‌లకు మా హెచ్చరికలు పంపింది.రెండ్రోజుల క్రితం వాళ్లపై అసభ్యంగా ట్రోలింగ్ వీడియోలు చేస్తున్న ట్రోలర్లకి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు మంచు విష్ణు. మహిళలను అత్యంత జుగుప్సాకరంగా వర్ణించడం ఏ మాత్రం సమర్థనీయం కాదని మంచు విష్ణు తేల్చి చెప్పారు. నటీనటులపై అసభ్యకర వీడియోలు, మీమ్స్ చేస్తున్న వారి అకౌంట్లను 48 గంటల్లో డిలీట్ చేయాలంటూ వార్నింగ్ ఇచ్చిన విష్ణు ఇప్పుడు ఆయనే స్వయంగా యాక్షన్‌లోకి దిగారు. సినీ ఇండస్ట్రీపై ట్రోల్స్ చేస్తున్న పలు ఛానల్స్‌ని యూట్యూబ్ సహకారంతో టెర్మినేట్ చేయిస్తున్నారు.

# అంబానీ పెళ్లిలో 160 ఏళ్ల నాటి చీర ధరించిన అలియా..

ప్రపంచ కుబేరుడు, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ, నీతూ అంబానీల చిన్న కుమారుడు అనంత్ అంబానీ పెళ్లి ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. జూలై 12న అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ వివాహ వేడుక అట్టహాసంగా జరిగింది. ముంబైలోని జియో వరల్డ్ సెంటర్?లో జరిగిన ఈ వివాహ వేడుకలకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్ సెలబ్రెటీలు, సౌత్, నార్త్ స్టార్స్ హాజరయ్యారు. ఇక ఈ వేడుకలో బాలీవుడ్ బ్యూటీ అలియా భట్ రిఫ్రెష్ లుక్ లో కనిపించి ఆశ్చర్యపరిచింది. ప్రపంచ కుబేరుడు, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ, నీతూ అంబానీల చిన్న కుమారుడు అనంత్ అంబానీ పెళ్లి ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. జూలై 12న అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ వివాహ వేడుక అట్టహాసంగా జరిగింది.



# చిక్కుల్లో శ్రీ లీల.. బాలీవుడ్ నెపోటిజమే కారణమా..?

టాలీవుడ్ సెన్సేషనల్ బ్యూటీ శ్రీ లీలా తనదైన నటన, అందం, డ్యాన్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. అతి తక్కువ సమయంలోనే టాలీవుడ్ స్టార్ హీరో బాలకృష్ణ, మహేష్ బాబు, రవితేజ లాంటి స్టార్ హీరోలా సినిమాల్లో అవకాశాలు దక్కించుకుని సెన్సేషనల్ బ్యూటీగా..భారీ క్రేజ్‌ను సంపాదించుకుంది. అయితే ఇండస్ట్రీలో అవకాశాలు వచ్చినంత త్వరగా.. ఫ్లాప్‌లు కూడా రావడంతో అమ్మడు కాస్త వెనుకబడింది. ఈ క్రమంలో శ్రీ లీల బాలీవుడ్ పై కన్నేసిందంటూ వార్తలు వినిపించాయి. బాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ ధావన్‌తో కలిసి ఓ రొమాంటిక్ సినిమాలో సెకండ్ లీడ్ గా నటించే అవకాశాన్ని అందుకుందని.. గత కొంతకాలంగా వార్తలు వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే.వరుణ్ ధావన్ బాలీవుడ్ టాలెంటెడ్ హీరోగా భారీ పాపులారిటి దక్కించుకున్నాడు. అలాంటి హీరో సరసన బాలీవుడ్ ఎంట్రీ అంటే అది నిజంగా అదృష్టమని చెప్పాలి. ఇక మన టాలీవుడ్ నుండి బాలీవుడ్‌లో అడుగుపెట్టిన కీర్తి సురేష్, సమంతలు కూడా మొదట వరుణ్ ధావన్ సరసన నటించే అవకాశాలు దక్కించుకుని.. బాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చారు. ఈ ప్రాజెక్ట్ గురించి చర్చించడానికి డైరెక్టర్ డేవిడ్ ధావన్, వరుణ్ ధావన్‌లతో ముచ్చటించిందని.. దీంతో శ్రీ లీలకు దక్కాల్సిన ఛాన్స్‌ను అనన్య పాండేకు ఇచ్చారంటూ సమాచారం. కాగా గతంలో విజయ్ దేవరకొండ హీరోగా నటించిన లైగర్ సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైన ఈ అమ్మడు.. ఈ సినిమా ఫ్లాప్ కావడంతో ఊహించిన రేంజ్ లో సక్సెస్ అందుకోలేకపోయింది. ఇక ఈమె బాలీవుడ్ లో మంచి పేరున్న సీనియర్ నటుడు ఛుంకీ పాండే కుమార్తెగా ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. ఇక కీర్తి సురేష్, సమంతలకు ఛాన్స్ ఇచ్చిన వరుణ్ దావన్ నెక్స్ట్ మూవీలో శ్రీలీలకు అవకాశం ఇస్తాడా.. లేదా.. తెలియాలంటే అఫీషియల్ అనౌన్స్మెంట్ వచ్చేవరకు వేచి చూడాల్సిందే.



# 'భారతీయుడు 2' డే వన్ నైజాం కలెక్షన్స్




శంకర్ దర్శకత్వంలో కోలీవుడ్ స్టార్ హీరో కమల్ హాసన్ నటించిన 'భారతీయుడు 2' సినిమా జూలై 12న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా మిక్స్ టాక్ ని సొంతం చేసుకుంటుంది. లేటెస్ట్ అప్డేట్ ప్రకారం, ఈ సినిమా నైజాం రీజియన్‌లో మొదటి రోజున సుమారు 4.85 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో టిక్కెట్ రేట్లను పెంచడానికి చిత్ర బృందానికి అనుమతి ఇచ్చింది. ఈ చిత్రంలో సిద్ధార్థ్, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, బాబీ సింహా, ఎస్‌జే సూర్య తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకి సంగీతం అందించారు. ఉదయనిధి యొక్క రెడ్ జెయింట్ ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మించారు.

GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part  Without Written